


మా కలం - సామాన్యుడి బలం

# నంది

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

పత్రిక

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 61 | సోమవారం 02 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం



2లో



# ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం

2లో

అమెరికా, ఇస్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి

ఒకేసారి 48 మంది ఇరాన్ అగ్రనేతలను అంతం చేశామన్న ట్రంప్

ఇస్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడుల పరంపర

భారత్ నుంచి వెళ్లే 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు

# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ:

విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు

ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం

న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన

అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి


2లో



అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ ఒకే చోట ఇంటిగ్రేట్ చేస్తూ.. బెస్ట్ జుడిషయల్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. ఈ బృహత్తర కార్యానికి సీజేఐ సహకారం కావాలని ఆయన కోరారు. అమరావతిలో 'నేషనల్ జుడిషియల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములు ఇవ్వడానికి, పూర్తి సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి విజ్ఞప్తి చేశారు.



# ఫిబ్రవరి నెల జీఎస్టీ వసూళ్లలో మహారాష్ట్ర టాప్



# ఉన్నత విద్య కమిషన్ రద్దు

ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం

అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆర్డినెన్స్

ఉన్నత విద్యలో వరుస సంస్కరణలు

మండలి అధికారాలు కమిషనరేట్‌కు బదిలీ

2లో

# మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు...

గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచన

ఎంబసీల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పాటించాలని పిలుపు

బహ్రెయిన్‌లోని తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఏపీ స్పీకర్ అయ్యన్న

అవసరమైతే కేంద్రంతో మాట్లాడి క్షేమంగా రప్పిస్తామని హామీ

2లో




ఫిబ్రవరిలో రూ.1.83 లక్షల కోట్లకు చేరిన స్థూల జీఎస్‌టీ వసూళ్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటిదాకా రూ.20.27 లక్షల కోట్ల ఆదాయం

దేశీయ రాబడి కంటే దిగుమతుల ద్వారానే అధిక వృద్ధి నమోదు

వసూళ్లలో మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల హవా

గతేడాదితో పోలిస్తే భారీగా తగ్గిన నెట్ సెస్ వసూళ్లు

2లో

# నేడు అనంతగిరికి రాహుల్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి హాజరు

పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం

డీసీసీ అధ్యక్షులు, కుటుంబ సభ్యులతో ముఖాముఖి

టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీతోనూ భేటీ

2లో



ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోమవారం వికారాబాద్ జిల్లాలోని అనంతగిరికి రానున్నారు. స్థానిక హరిత రిసార్ట్స్‌లో జరుగుతున్న తెలంగాణ, ఏపీ డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఎయిరిండియా విమానంలో ఉదయం

# పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు... ఇండిగో 350 సర్వీసులు రద్దు



అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ ఉద్రిక్తతలతో గగనతల మూసివేత

ప్రపంచవ్యాప్తంగా 700కు పైగా విమాన సర్వీసులు రద్దు

గల్ఫ్ రూట్లలో ఆంక్షలు.. మూడు రోజుల్లో 350కి పైగా ఇండిగో విమానాలు రద్దు

ఆసియా, యూరప్, అమెరికా మధ్య నడిచే విమానాలపై తీవ్ర ప్రభావం

చుట్టు తిరుగుడు ప్రయాణాలతో విమానయాన సంస్థలపై ఆర్థిక భారం

2లో

పశ్చిమ ఆసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు అంతర్జాతీయ విమానయాన రంగాన్ని కుదిపేస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణల కారణంగా పశ్చిమ ఆసియా గగనతలాన్ని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా విమాన రాకపోకలు స్తంభించాయి. ఆదివారం నాటికి భద్రతా కారణాల దృష్ట్యా సుమారు 700కు పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు విమానయాన వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరికొన్ని విమానాలను సురక్షిత ప్రాంతాల మీదుగా దారి మళ్లించారు. అంతర్జాతీయ విమానయానానికి కీలకమైన పశ్చిమ ఆసియా గగనతలంపై ఆంక్షలు విధించడంతో ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా మధ్య నడిచే విమానాలపై తీవ్ర ప్రభావం పడింది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన గల్ఫ్ హబ్‌లలో విమాన సర్వీసుల షెడ్యూళ్లు తారుమారయ్యాయి. ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై ఆంక్షలు ఉండటంతో విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నాయి.

# ఫిబ్రవరి నెల జీఎస్టీ వసూళ్లలో మహారాష్ట్ర టాప్

దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) వసూళ్లు ఫిబ్రవరి నెలలో భారీగా నమోదయ్యాయి. 2026 ఫిబ్రవరి నెలకు గాను రూ.1.83 లక్షల కోట్ల స్థూల జీఎస్‌టీ వసూలైనట్లు కేంద్రం ఆదివారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు నెలతో పోలిస్తే ఇది 8.1 శాతం అధికం కావడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఫిబ్రవరి 28 నాటికి మొత్తం స్థూల జీఎస్‌టీ ఆదాయం రూ.20.27 లక్షల కోట్లకు చేరింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఇది 8.3 శాతం వృద్ధిని సూచిస్తోంది. ఇక ఫిబ్రవరిలో రూ.22,595 కోట్ల రీఫండ్లు చెల్లించారు. రీఫండ్లు సర్దుబాటు చేసిన తర్వాత నికర జీఎస్‌టీ ఆదాయం రూ.1.61 లక్షల కోట్లుగా నమోదైంది. దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.3 శాతం వృద్ధితో రూ.1.36 లక్షల కోట్లుగా ఉండగా.. దిగుమతుల ద్వారా వచ్చిన రాబడిలో మాత్రం 17.2 శాతం భారీ వృద్ధి కనిపించింది. దిగుమతుల ద్వారా రూ.47,837 కోట్లు సమకూరాయి. అయితే, సెస్ వసూళ్లు మాత్రం ఆందోళనకరంగా తగ్గాయి. గతేడాది ఫిబ్రవరిలో రూ.13,481 కోట్లుగా ఉన్న నికర సెస్.. ఈసారి రూ.5,063 కోట్లకు పడిపోయింది. రాష్ట్రాల వారీగా చూస్తే మిశ్రమ ఫలితాలు కనిపించాయి. పారిశ్రామిక రాష్ట్రాల్లో వృద్ధి నమోదు కాగా, వనరుల ఆధారిత రాష్ట్రాల్లో వసూళ్లు తగ్గాయి. మహారాష్ట్ర రూ.10,286 కోట్ల వసూళ్లతో దేశంలోనే అగ్రస్థానంలో నిలవగా... కర్ణాటక, గుజరాత్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాల్లో సానుకూల వృద్ధి నమోదు కాగా.. పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ఆదాయం తగ్గింది. జీఎస్‌టీ 2.0 తర్వాత వసూళ్లు స్థిరంగా పెరుగుతున్నాయని, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ బలంగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దిగుమతుల రాబడి పెరగడం అంతర్జాతీయ వాణిజ్య కార్యకలాపాల జోరును సూచిస్తోందని పేర్కొన్నారు.

# నేడు అనంతగిరికి రాహుల్

9.15 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న రాహుల్.. అక్కడి నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో అనంతగిరికి వెళతారు. అక్కడ తొలుత టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులతో కొద్దిసేపు ప్రత్యేకంగా సమావేశమవుతారు. అనంతరం డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై వారికి దిశానిర్దేశం చేస్తారు. దీంతోపాటు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యం కలిగిన విషయాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులతో పాటు వారి కుటుంబ సభ్యులతో కూడా రాహుల్ ముఖాముఖి మాట్లాడనున్నట్లు, వారితో కలిసి ఫొటోలు దిగనున్నట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం ఉదయం 8 గంటలలోగా డీసీసీ అధ్యక్షులు తమ కుటుంబ సభ్యులను శిక్షణ శిబిరం వద్ద అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకుల నుంచి సమాచారం అందింది.

**రాజ్యసభ స్థానాలపై నిర్ణయం!** అనంతగిరిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పీసీసీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ)లతో రాహుల్‌గాంధీ వేర్వేరుగా సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంద ని తెలుస్తోంది. అయితే పీఏసీతో భేటీలో ఈ అంశంపై చర్చ ఉండదని, అది కేవలం ఫొటో సెషన్‌గా మాత్రమే ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, సాయంత్రం 4.30 గంటలకు రాహుల్ అక్కడి నుంచి బయలుదేరి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు తిరిగి ఢిల్లీకి వెళతారు. ఇదిలా ఉండగా.. రాహుల్‌గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలంతా అనంతగిరి బాట పట్టారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదివారం మధ్యాహ్నమే అనంతగిరి చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి, సంఘటన్ సృజన్ అభియాన్ ఛైర్మన్ సచిన్‌రావు తదితరులు హరిత రిసార్ట్స్‌లో రాహుల్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాహుల్‌తోపాటు సీఎం రేవంత్ కూడా వస్తుండడంతో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

# పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు... ఇండిగో 350 సర్వీసులు రద్దు

ముఖ్యంగా గల్ఫ్ దేశాల మీదుగా రాకపోకలు సాగించే భారతీయ విమానయాన సంస్థలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. ప్రముఖ సంస్థ ఇండిగో రానున్న మూడు రోజుల వ్యవధిలో ఏకంగా 350కి పైగా విమానాలను రద్దు చేసింది. మార్చి 1న 166, మార్చి 2న 162, మార్చి 3న 43 విమానాలను రద్దు చేసినట్లు సమాచారం. ఇది ఆ సంస్థ సాధారణ ఆపరేషన్లలో సుమారు 7 నుంచి 8 శాతంగా ఉంది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా భద్రతా సూచనల మేరకు పలు సర్వీసులను రద్దు లేదా దారి మళ్లించాయి. ప్రపంచవ్యాప్తంగా ఎమిరేట్స్, లుఫ్తాన్సా వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ షెడ్యూళ్లను మార్చుకున్నాయి. యుద్ధ ప్రభావిత ప్రాంతాలను తప్పించి, సుదీర్ఘమైన రూట్లలో విమానాలను నడుపుతుండటంతో ప్రయాణ సమయంతో పాటు ఇంధన వినియోగం భారీగా పెరిగింది. ఇది ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విమానయాన రంగానికి అదనపు భారంగా మారింది. పరిస్థితి సద్దుమణిగితే తప్ప విమాన సర్వీసులు సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని నిపుణులు అంటున్నారు.

# మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

**ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ**

**పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ**

**ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన**

**గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ**

**రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష**

రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. దేశ అత్యున్నత నిర్ణయాక వ్యవస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు. ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది. అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

మోదీ విదేశాంగ విధానం డొల్లతనం బయటపడింది: కాంగ్రెస్ ఫైర్

## ఇజ్రాయెల్, చైనా అంశాల్లో కేంద్రం తీరును తప్పుబట్టిన కాంగ్రెస్

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ పార్టీ ఆదివారం తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానం, పనితీరు వల్ల దేశం భారీ మూల్యం చెల్లించుకుంటోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్ట్ అగ్రనేత సుదర్శన్ లొంగుబాటు

**తెలంగాణ చెందిన ముప్పిడి సాంబయ్య సహా 15 మంది ఆయుధాలతో లొంగిపోయారు.**





**ములుగు జిల్లా బ్యూరో మార్చి 01 ( నంది పత్రిక )**మావోయిస్ట్ పార్టీ అగ్రనేతల్లో ఒకరైన ముప్పిడి సాంబయ్య అలియాస్ సుదర్శన్ అలియాస్ వికాస్ సహా 15 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ పోలీసులకు లొంగిపోయారు. ఈ సంఘటన మహాసముంద్ జిల్లా సరైపాలి మండలంలోని బలోడా అడవుల్లో జరిగింది. తెలంగాణ రాష్ట్రం హన్మకొండ జిల్లా తరాలపల్లి సొంత గ్రామానికి చెందిన సాంబయ్య ప్రస్తుతం ఒడిషా రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు.ఓ జర్నలిస్ట్ సంప్రదింపుల సహకారంతో అడవుల్లో దాగి ఉన్న సాంబయ్య టీం పోలీసులకు లొంగిపోయింది. అని సమాచారం. లొంగిపోయిన 15 మందిలో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సాంబయ్యతో పాటు ఇద్దరు బలంగీర్-బరగఢ్-మహాసమెముండ్ (బీబీఎంబీ ) డివిజనల్ కమిటీ సభ్యులు, ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు, ఏడుగురు ప్లాటూన్ సభ్యులు ఉన్నారు.పోలీసులకు లొంగిన మావోయిస్టులు 3, ఏ కె -47 రైఫిల్స్, 2 ు= ఎస్ఎల్ ఆర్ లు, 3., 303 రైఫిల్స్, 3 12-బోర్ గన్‌లు, 2 ఇన్సస్ రైఫిల్స్, ఒక 14 మస్కెట్ (మ్యాగజైన్ లేని .303 రైఫిల్) సహా అనేక ఆయుధాలు, ముక్కలు అప్పగించారు. ఈ ఆపరేషన్ ఛత్తీస్‌గఢ్ పోలీసుల సామర్థ్యానికి, మావోయిస్టులపై చర్యలకు మరో మైలురాయిగా నిలిచింది.ఈ సంఘటన మావోయిస్టుల ప్రభావం తగ్గుతున్నట్లు సూచిస్తోంది. పోలీసులు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌కు పునాది వేసింది ఇరానీలే



ఇరాన్‌తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్ వాసులు ఇరాన్‌తో ఉన్న శతాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. హైదరాబాద్ నగర రూపశిల్పి మీర్ మోమిన్ అస్త్రాబాదీ ఇరాన్ (నాటి పర్షియా) నుంచి వచ్చినవారే. ఈ నగరాన్ని నిర్మించిన కుతుబ్‌షాహీలు, ఆ తర్వాత పాలించిన నిజాంషాహీలు కూడా ఇరాన్ నుంచి వలస వచ్చినవారే . మహమ్మద్ కులీకుతుబ్ షా కొలువులో ప్రధానిగా పనిచేసిన మీర్ మోమిన్ అస్త్రాబాదీ.. 1591లో తన ప్రభువు కలలకు రూపమిస్తూ సుందర ఉద్యాన వనాలు, అద్భుత కట్టడాలతో నగరాన్ని నిర్మించాడు. గోల్కొండలోని కొన్ని కట్టడాలు, చార్మినార్, కుతుబ్ షాహీల సమాధులు.. ఇలా నగర ఖ్యాతిని ఇనుమడింపచేసే ఎన్నో వారసత్వ కట్టడాల్లో పర్షియన్ వాస్తు శైలి ప్రస్ఫుటిస్తుంది. మొహర్రం ఇరాన్, హైదరాబాద్ ప్రాంతాల సాంస్కృతిక జీవనానికి ఒక వారధి. దర్వాజ, ఖర్చు, మెహఫిల్, దావత్ వంటి ఎన్నో పర్షియన్ పదాలు ఇక్కడి ఉర్దూ, తెలుగులో కలిసిపోయి భాషలను సుసంపన్నం చేశాయని చరిత్రకారులు చెబుతుంటారు. బిర్యానీ, ఇరానీ చాయ్, హలీం వంటి ఆహార పదార్థాలన్నీ అక్కడి నుంచి వచ్చినవే. ఇరానీ కేఫ్‌లు, బిర్యానీ హోటళు సైతం 20వ శతాబ్దం తొలినాళ్లలో ఇరానీలు ఇక్కడకు వచ్చి నెలకొల్పినవే. నేటికీఇరు ప్రాంతాల మధ్య వాణిజ్యం సాగుతోంది. హైదరాబాద్ నుంచి ఔషధాలు వెళితే, అక్కడి నుంచి కార్పెట్లు, డ్రైఫ్రూట్స్ వస్తున్నాయి.

**ఖమేనీ పేరుతో రోడ్డు** ఇరాన్ సంస్కృతి, స్నేహానికి గుర్తుగా నగరంలో కొన్ని ప్రాంతాలకు ఆ దేశం పేర్లు కూడా ఉన్నాయి. పాత నగరంలో ఇరానీ గల్లీ అందుకు ఉదాహరణ. నగరంలో ఇరాన్ కాన్సులేట్ కూడా ఉంది. ఇరాన్ మొదటి సుప్రీం నాయకుడు, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ వ్యవస్థాపకుడు ఇమామ్ ఖమేనీ స్మారకంగా ఇరాన్ దౌత్యకార్యాలయం ఉన్న బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబరు-7కు ఖమేనీ పేరు పెట్టారు. వందకుపైగా ప్రఖ్యాత పర్షియన్ చారిత్రక పత్రాలు నగరంలోని ఆర్కైవ్స్‌లో ఉన్నాయి. 2018లో ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ మనదేశానికి వచ్చినప్పుడు హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం, కుతుబ్ షాహీ సమాధులు, మక్కామసీదులను సందర్శించారు. తాజాగా అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా ఆదివారం పాతనగరంలో ర్యాలీ తీశారు.

# మావోయిస్టులపై'విష' తూటాల ప్రయోగం ?

మావోయిస్టు ఆపరేషన్లలో పాల్గొంటున్న భద్రతా బలగాలు విషపూరిత తూటాలు వాడుతున్నాయా?.. అంతర్జాతీయంగా నిషేధించిన రసాయన ఆయుధాలతో తలపడుతున్నాయా ?.. జీవ రసాయన పదార్థాల వాడకం అంతర్గతంగా జరుగుతోందా? అంటే అవుననే అంటున్నాయి మావోయిస్టు వర్గాలు. ఛత్తీస్‌గఢ్ గరియాబంద్ జిల్లా కుల్హాడీఘాట్ అడవుల్లో గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్ నుంచి బయటపడిన ఓ మావోయిస్టు అగ్రనేత 'ఫినిక్స్' పేరిట రాసిన రిపోర్టు ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది. భద్రతా బలగాలు ప్రయోగించిన షెల్ ముక్కలు తగిలిన వారు కేవలం గాయాలతోనే కాకుండా.. నొప్పి, మంట, భరించలేని బాధతో విలవిలలాడుతూ తీవ్రమైన దాహంతో వాంతులు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆ కథనంలో పేర్కొనారు.

**నరకం చూపించిన విష షెల్లింగ్ !** గరియాబంద్ అడవుల్లో గతేడాది మావోయుస్టులు, భద్రతా బలగాలకు మధ్య భీకరమైన ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల కదలికలపై పక్కా సమాచారంతో ఛత్తీస్‌గఢ్ కు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ)తో పాటు ఒడిశా స్పెషల్ ఆపరేషన్ గ్రూపు(ఎస్ఓజీ), సీఆర్‌పీఎఫ్‌కు చెందిన కోబ్రా బెటాలియన్లకు చెందిన 400మంది భద్రతా బలగాలు ఈ సంయుక్త ఆపరేషన్‌ను పర్యవేక్షించాయి. దాదాపు 48 గంటల పాటు జరిగిన ఎదురు కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి అలియాస్ చలపతి సహా 16మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్ నుంచి బయటపడి ప్రాణాలు కాపాడుకున్న ఒక మావోయిస్టు నేత సంఘటనా స్థలంలో తాను ఎదుర్కొన్న పరిస్థితులను వివరిస్తూ పార్టీకి పంపిన రిపోర్టులో.. బలగాలు తమపై తీవ్రమైన షెల్లింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. షెల్స్ తగిలిన సహచర మావోయిస్టులు వారు తీవ్రమైన నొప్పి, భరించలేని మంటతో హృదయ విదారకంగా అరిచారని తెలిపారు. దానికి తోడు విపరీతమైన దాహం, వాంతులతో నరకయాతన అనుభవించారని రిపోర్టులో వెల్లడించారు.

# ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం

"ఒక్క దెబ్బకు 48 మంది ఇరాన్ అగ్రనేతలను లేపేశాం.. ఇది మాకు అద్భుత విజయం" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటన చేశారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. మార్చి 1 నాటికి పరిస్థితి చేజారిపోయి, పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ఇరాన్ గుండెల్లో గుబులు రేపింది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ఇరాన్ చరిత్రలోనే అతిపెద్ద విషాదంగా మారింది. టెహ్రాన్ నడిబొడ్డున అమెరికా, ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. దాదాపు 1,200కు పైగా బాంబులు, ఆయుధ సామగ్రితో ఇరాన్‌పై దాడి చేశాయి. ఈ విధ్వంసంలో ఇరాన్ అగ్రనాయకత్వం కుప్పకూలింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ దాడి తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. ఇరాన్ ఒకవేళ ప్రతీకారానికి దిగితే, ఇంతకంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ఇది తమ ఉనికి కోసం జరుగుతున్న యుద్ధమని, దాడులను మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, తమ నాయకుడి మరణంతో రగిలిపోతున్న ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌లోని బీట్ షెమెష్‌పై బాలిస్టిక్ మిస్సైల్స్‌తో దాడి చేయడంతో 8 మంది మరణించారు. అటు గల్ఫ్ జలాల్లోని ఇంధన ట్యాంకర్లే లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో ఓ ట్యాంకర్ పూర్తిగా మునిగిపోగా, మరొకటి ధ్వంసమైంది. ఈ ఘటనలో భారతీయులు కూడా గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు, ఇరాన్ తన క్షిపణులతో అమెరికా యుద్ధ నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'పై దాడి చేశామని ప్రకటించుకుంది. అయితే అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ వార్తలను ఖండించింది. ఇరాన్ క్షిపణులు తమ దరిదాపుల్లోకి కూడా రాలేదని కొట్టిపారేసింది. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్‌లో తాత్కాలిక పాలక మండలి ఏర్పాటైంది. అయతోల్లా అలిరెజా అరాఫీని తాత్కాలిక సుప్రీం లీడర్‌గా నియమించారు. ఈ యుద్ధ ప్రభావం సామాన్యులపైనా తీవ్రంగా పడుతోంది. పాకిస్థాన్‌లోని అమెరికా కాన్సులేట్ వద్ద జరిగిన నిరసనల్లో 9 మంది మరణించారు. యుద్ధం కారణంగా గగనతలం మూసివేయడంతో విమానయాన రంగం కుదేలయ్యింది. భారత్ నుంచి వెళ్లాల్సిన 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు, ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 100కు పైగా సర్వీసులు రద్దయ్యాయి. రష్యా, చైనా ఈ దాడులను ఖండించగా... పరిస్థితి ఇంకా ఏ మలుపు తిరుగుతుందోనని ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

# ఉన్నత విద్య కమిషన్ రద్దు

ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్'ను రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైసీపీ ప్రభుత్వంలో అనాలోచితంగా తీసుకొచ్చిన కమిషన్‌ను రద్దుచేసి, పాత విధానంలో 'ఫీజుల నియంత్రణ కమిటీ'ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీనిపై న్యాయ సలహాలు తీసుకుంటున్న ఉన్నత విద్యాశాఖ బడ్జెట్ సమావేశాల అనంతరం... ఆర్డినెన్స్ ద్వారా కమిటీని అమల్లోకి తీసుకొచ్చే ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ నెల 20లోగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిసింది. ఎందుకంటే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడేళ్ల కాలానికి ఉన్నత విద్య కోర్సుల ఫీజులు ఖరారు చేయాల్సి ఉంది. ఫీజుల ఖరారుకు కొంత సమయం అవసరమైనందున వీలైనంత త్వరగా ఫీజుల నియంత్రణ కమిటీని తీసుకురావాలని భావిస్తోంది. 2019కు ముందు రాష్ట్రంలో 'అడ్మిషన్లు, ఫీజుల నియంత్రణకమిటీ' (ఏఎఫ్ఆర్‌సీ) ఉండేది. వైసీపీ ప్రభుత్వం ఈ కమిటీని పక్కనపెట్టి 'ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్'ను తీసుకొచ్చి విస్తృతమైన అధికారాలు ఇచ్చింది. విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రకటించిన వైసీపీ ప్రభుత్వం... ఫీజుల భారాన్ని తగ్గించునేందుకు.. ఫీజులు ఎక్కువగా పెంచకుండా ఒత్తిడి చేసింది. మరోవైపు అసలు కమిషన్‌కు ఫీజుల ఖరారు అధికారం లేదంటూ పలు కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. దానిపై విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కమిషన్‌ను రద్దుచేసి ఆ స్థానంలో కమిటీని తీసుకురావాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కమిటీ ఏర్పాటు ద్వారా ఫీజుల ఖరారు విషయంలో ప్రభుత్వానికి కొంత వెసులుబాటు రానుంది. కాలేజీ యాజమాన్యాల విజ్ఞప్తులు, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించే పరిస్థితి వస్తుంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉన్నత విద్య ఫీజుల ఖరారుకు ఫీజు నియంత్రణ కమిటీలే ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వమే దానిని కమిషన్‌గా మార్చి గందరగోళ పరిస్థితులు తెచ్చింది.

**ఎగ్జిక్యూటివ్ అధికారాలు బదిలీ** ఉన్నత విద్యాశాఖ ప్రక్షాళన ప్రారంభించిన ప్రభుత్వం.. తాజాగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కళాశాల విద్యా శాఖను ఉన్నత విద్య కమిషనరేట్‌గా మార్చింది. సాంకేతిక విద్యా శాఖను రద్దుచేసి ఆ సిబ్బంది, ఆస్తులను ఉన్నత విద్య కమిషనరేట్‌కు బదిలీ చేసింది. ఉన్నత విద్యలో కేంద్రంగా వ్యవహరించిన ఉన్నత విద్యా మండలి అధికారాలను కమిషనరేట్‌కు బదిలీ చేసింది. మండలి చట్టం పరిధిలో లేని ఎగ్జిక్యూటివ్, పరిపాలన అధికారాలను కమిషనరేట్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉన్నత విద్యాశాఖ స్పష్టం చేసింది. ఇకపై ప్లానింగ్, విద్యలో నాణ్యత, కరిక్యులమ్ సంస్కరణలు, పరిశోధనలకే మండలి పరిమితం కానుంది. దీంతో ఇకపై ఉన్నతలో కీలక అధికారాలన్నీ కమిషనరేట్‌కు బదిలీ అవుతాయి. అన్ని కోర్సుల అడ్మిషన్లను కమిషనరేటే చేపడుతుంది. ప్రస్తుతం ప్రైవేటు డిగ్రీ కాలేజీలు, బీఈడీ కాలేజీలు, పీజీ కాలేజీల అనుమతుల అధికారాలు మండలికి ఉన్నాయి. మరోవైపు నైపుణ్యాభివృద్ధి శాఖలోనూ కొత్తగా కమిషనరేట్ ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటుచేసిన ఉన్నత విద్య కమిషనరేట్‌లోకి పాలిటెక్నిక్ కాలేజీలు వచ్చాయి. ఇప్పటివరకూ ఈ కాలేజీలు సాంకేతిక విద్యాశాఖ పరిధిలో ఉన్నాయి.

# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కూడా గ్రామంలో పెద్దరికం వహించి, మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించేందుకు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ. 10 వేలు, ఒకవేళ కేసులు పరిష్కారం కాకపోయినా రూ. 3 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించారు. సత్వర న్యాయం అందడం వల్ల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, వారి త్యాగంతోనే ఈ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో.. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. అంతకుముందు సదస్సుకు విచ్చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు...

గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ మేఘాలు అలుముకుంటున్న వేళ.. ప్రజల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ఇరాన్‌తో పాటు ఇతర గల్ఫ్ దేశాల్లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అక్కడి తెలుగువారు భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలు, భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పౌరులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు రాష్ట్ర యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు అక్కడి ఎంబసీలతో టచ్‌లో ఉండాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, బహ్రెయిన్‌లోని తెలుగువారి భద్రతపై ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆరా తీశారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్‌లో ఆందోళన నెలకొంది. అక్కడ సుమారు 50 వేల మంది ఏపీ వాసులు ఉపాధి పొందుతుండగా, వారిలో అయ్యన్న సొంత నియోజకవర్గమైన నర్సీపట్నం వారే అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ క్రమంలో అక్కడి తెలుగువారితో ఫోన్‌లో మాట్లాడిన స్పీకర్.. ధైర్యంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని సూచించారు. ఆపద సమయంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ ద్వారా సాయం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయ్యన్న తెలిపారు. పరిస్థితి విషమిస్తే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో మాట్లాడి.. తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

# బేడ బుడగ జంగాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం





## మంత్రి ఎన్ఎండి ఫరూక్ కుల ధృవీకరణ పత్రాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం 14వ వార్డులో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హామీ

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 1 ( నంది పత్రిక )** నంద్యాల.. బేడ బుడగ జంగాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారిని అన్ని విధాలుగా ఆదుకొని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. శనివారం నంద్యాల పట్టణంలోని 14వ వార్డు పర్యటనలో భాగంగా బేడ బుడగ జంగాల సామాజిక వర్గ ప్రతినిధులు మంత్రి ఫరూక్ ని కలిసి తమ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాల (క్యాస్ట్ సర్టిఫికెట్స్) కోసం అధికారుల దగ్గరికి వెళ్తే, జాబితాలో పేరు లేదని అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కులాన్ని ఎస్టీ (ఌ) జాబితాలో చేర్చి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా, 14వ వార్డులోని బేడ బుడగ జంగాల కాలనీలో డ్రైనేజీ కాలువ నిర్మించాలని మరియు స్థానిక రామాలయ అభివృద్ధికి సహకరించాలని మంత్రి ఫరూక్ ని వినతి పత్రంలో కోరారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ బేడ బుడగ జంగాల ప్రతినిధులు ఇచ్చిన వినతి పత్రంపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ బేడ బుడగ జంగాల కుల ధృవీకరణ పత్రాల అంశాన్ని మరియు ఎస్టీ జాబితాలో చేర్చే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, స్థానిక సమస్యలైన డ్రైనేజీ కాలువల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని,

రామాలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల ప్రతినిధులు తాటికొండ బుగ్గ రాముడు, సుధాకర్, అంకాలు, మహేష్ మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ , అడ్వకేట్ ఖలీల్, జైలాన్ , ఎంబిటీ బాబు , కామిని మల్లికార్జున , ఎబినేజర్ , నాగేశ్వరరావు , షేక్ మహమ్మద్ రఫీ (మున్నా), వేణు , సాయిరాం , వాకా వర ప్రసాద్, వేద సాయి , ఉప్పరి సురేష్ , మాజీ కౌన్సిలర్ కృపాకర్, పసుపులేటి నారాయణ మరియు మున్సిపల్ కమిషనర్ శేషన్న , మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు





# టీటీడీ చైర్మన్ గా బి ఆర్ నాయుడు అనర్హుడు..

## వెంటనే టీటీడీ చైర్మన్ పదవి నుండి తొలగించాలి. 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి



**నెల్లూరు మార్చి 1 నంది పత్రిక** : పరమ పవిత్రమైనటువంటి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి టీటీడీ దేవస్థాన చైర్మన్ గా పదిమందికి మంచి చెప్పవలసిన వ్యక్తి అయి ఉండి పాడు పనులకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ని వెంటనే పదవి నుండి తొలగించాలని టిటిడి చైర్మన్ పదవికి ఆయన అనర్హుడు అని నెల్లూరు సిటీ మూడవ డివిజన్ వైసీపీ ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మూడవ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో స్వామివారి ప్రసాదంలో అవకతవకలు జరిగాయని లేనిపోని అబద్ధాలను వైఎస్ఆర్సిపి ప్రభుత్వంపై నెట్టడమే కాకుండా అసత్యాలను సత్యాలుగా మార్చుటలో బి ఆర్ నాయుడు ముఖ్యపాత్ర పోషించాడని పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న రీతిలో వేదాలు వర్ణించడమే కానీ ఆచరించడంలో అమలుపరచుటలో బి ఆర్ నాయుడు యొక్క ప్రవర్తన శూన్యమని ఇటువంటి అశ్లీల కార్యకలాపాలు చేయు వారిని కూటమి ప్రభుత్వం వెంటనే పదవుల నుండి తొలగించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి యొక్క ప్రతిష్టను కాపాడాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు.




**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. వ్యవస్థాపకుడు అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అ ఆదేశాల మేరకు ఎమ్మెస్సీ జాతీయ అధ్యక్షులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి మున్నంగి నాగరాజు సూచన మేరకు నంద్యాల జిల్లా సిరివెళ్ల మండల అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ కే. లక్ష్మీనరసింహుడు మాదిగ మరియు ఎమ్మెస్పీ అధ్యక్షులు జి. జైపాల్ మాదిగ ఆధ్వర్యంలో 1994 సంవత్సరం నుండి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా సిరివెళ్ల, రుద్రవరం మండలం ఇన్చార్జిలు మేకల దస్తగిరి మాదిగ పి.హుసేని మాదిగ భాస్కర్ మాదిగ ఇనుకుల సుబ్బరాయుడు మాదిగ, పుల్లయ్య మాదిగ సర్వయ్య మాదిగ, డి. శేఖర్ మాదిగ, బాలస్వామి మాదిగ, హరి నర్సిముడు మాదిగ, ఇంకా నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించడం జరిగింది. తదాంతరం కోటపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎస్సీ వర్గీకరణలో అసువులు బాసిన అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు..

# నంద్యాల మున్సిపాలిటీలో కొత్త ట్రాక్టర్ల ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 1 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడేలా తీర్చిదిద్దే లక్ష్యంతో నంద్యాల మున్సిపాలిటీ మరో ముందడుగు వేసింది. 15వ ఆర్థిక సంఘం (15వ ఫైనాన్స్ కమిషన్ ) గ్రాంట్ నిధుల ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ మరియు పట్టణ పచ్చదనం పెంపొందించడం కోసం కొనుగోలు చేసిన రెండు నూతన ట్రాక్టర్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, పారిశుద్ధ్య మెరుగుదలకు మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ వాహనాలు పట్టణంలోని చెత్త సేకరణకు మరియు మొక్కల పెంపకానికి ఎంతో దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రమాదవశాత్తు ఇటీవల మరణించిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా పథకం కింద రూ.5 లక్షల చొప్పున చెక్కులను రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారు బనగానపల్లెలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి గారు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు కష్టకాలంలో పార్టీ ప్రమాద బీమా రూపంలో అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, యువనేత నారా లోకేష్ గారు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రమాద బీమా కింద తమ కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మరియు పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారు భరోసా ఇచ్చారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడు బంగ్లా :మార్చి: 1: (నంది పత్రిక)** మండలం తరిగోపుల గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించబోయే సిసి రోడ్లు భూమి పూజ చేసిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నిధులు రూ.40 లక్షలతో సిసి రోడ్లు వేయడం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో నెలకొన్న సమస్యల పై దృష్టి పెట్టిందన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలలో రోడ్లలోని గుంతలు ను 5 ఏళ్లలో పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా , అభివృద్ధి ని వెనక్కి నెట్టేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, తర్తూర్ దేవాదాయ కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, మందడిదొరబాబు రెడ్డి, పారుమంచాలా దేవ సహాయం, నాగార్జున రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి, కార్యకర్తలు మండల నాయకులు ఎంపీడీవో గోపికృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ బషీర్, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.



# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో మిస్టర్ మిస్ చాణక్య కార్యక్రమం





**నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . (నంది పత్రిక ):**ఇంగ్లీష్ విభాగం ప్రతిష్టాత్మకమైన ఐదు రోజుల మెగా పోటీని "మిస్టర్ మిస్ చాణక్య – 2026" నిర్వహించింది, ఇది విద్యార్థుల బహుమితీయ నైపుణ్యాలను అంచనా వేయడానికి మరియు పెంపొందించడానికి రూపొందించబడిన డైనమిక్ వేదిక. సంఖ్యా సామర్థ్యం, మౌఖిక సామర్థ్యం, విశ్లేషణాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆకస్మికత, నిర్ణయం తీసుకోవడం మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను అంచనా వేయడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. వివిధ విభాగాల నుండి 1800 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో అద్భుతమైన స్పందన కనిపించింది, ఇది సంస్థ యొక్క పోటీ స్ఫూర్తిని మరియు విద్యా ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది.పోటీ నాలుగు కఠినమైన స్థాయిలలో నిర్వహించబడింది. మొదటి స్థాయిలో సంఖ్యా తార్కికం, మౌఖిక నైపుణ్యం, తార్కిక విశ్లేషణ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించే సమగ్ర నైపుణ్య పరీక్ష ఉంటుంది. అర్హత సాధించిన వారు గ్రూప్ డిస్కషన్ రౌండ్‌కు చేరుకున్నారు, ఇక్కడ వారి ఆలోచనల స్పష్టత, నాయకత్వ లక్షణాలు మరియు జట్టుకృషిని అంచనా వేస్తారు. "ఫ్లోర్ క్రాసింగ్" రౌండ్ అని పిలువబడే మూడవ స్థాయి, ఆకస్మికత మరియు మనస్సు యొక్క ఉనికిని పరీక్షించింది, . చివరి స్థాయిలో ప్యానెల్ ఇంటర్వ్యూ ఉంది, ఇక్కడ షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులను వ్యక్తిత్వం, భావోద్వేగ మేధస్సు, నైతిక తార్కికం, దృష్టి మరియు మొత్తం ప్రజెంటేషన్ నైపుణ్యాలపై నిపుణుల బోర్డు మూల్యాంకనం చేసింది.1800 మంది పాల్గొనేవారి నుండి, 300 మంది జీడి లోకి ప్రవేశించారు.మరియు 30 మంది ఫ్లోర్ క్రాసింగ్‌లో ప్రవేశించారు మరియు 10 మంది అసాధారణ అభ్యర్థులు మాత్రమే చివరి రౌండ్‌కు షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. ఫైనలిస్టులతో వ్యక్తిగతంగా సంభాషించిన రాష్ట్ర అధ్యక్షుడు దినకర్ రెడ్డి ఉండటంతో ఈ కార్యక్రమం మరింత ఉత్కంఠభరితంగా మారింది. ఆయన సంభాషణ జాతీయ సేవ, దేశ నిర్మాణంలో యువత బాధ్యత మరియు నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక దృశ్యంలో నిరంతర రీస్కిల్లింగ్ మరియు అప్‌స్కిల్లింగ్ యొక్క ప్రాముఖ్యతపై దృష్టి సారించింది. విద్యార్థులు తమ వ్యక్తిగత వృద్ధిని సమానత్వం, స్థిరమైన వ్యవసాయం, ఆవిష్కరణ–ఆధారిత పురోగతి మరియు శాంతి వంటి జాతీయ మరియు ప్రపంచ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో సమలేఖనం చేసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. ఆయన ప్రసంగం ఫైనలిస్టులను సమ్మిళిత అభివృద్ధి మరియు సామాజిక సామరస్యానికి కట్టుబడి ఉన్న బాధ్యతాయుతమైన నాయకులుగా మారడానికి ప్రేరేపించింది.ప్యానెల్ ఇంటర్వ్యూ తర్వాత, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శీర్షికలు అధికారికంగా ప్రకటించబడ్డాయి. గ్రాండ్ ఫినాలేలో ఎఐఎంఎల్ విభాగాలు విజేతలుగా నిలిచాయి. ఎఐఎంఎల్ కి చెందిన కేశవ్ తేజ హారిప్రియ వరుసగా మిస్టర్ మరియు మిస్ చాణక్య టైటిల్ విజేతలుగా ప్రకటించారు.రన్నరప్ స్థానాలను స్నేహ జునైద్ గెలుచుకున్నారు. టైటిల్ విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేశారు, టాప్ 10 ఫైనలిస్టులందరికీ వారి అత్యుత్తమ పనితీరు మరియు నైపుణ్యానికి గుర్తింపుగా బహుమతులు మరియు జ్ఞాపికలతో సత్కరించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం విజేతలను అభినందించారు మరియు సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఇలాంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొనమని వారిని ప్రోత్సహించారు. ప్రతిభ సముపార్జన కోసం ఇంత గొప్ప భారీ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఇంగ్లీష్ విభాగం సమిష్టి కృషిని యాజమాన్యం ప్రశంసించింది.వెంకటేశ్వరులు, సమన్వయకర్త కె. శ్రీలత మరియు ఇంగ్లీష్ విభాగం అధ్యాపకులు లావణ్య పరుచూరి, ఎం. రాజా,శైలజ మరియు మిస్ యూనిస్ బాగా సమన్వయం చేసుకుని వివిధ స్థాయిల మూల్యాంకనదారులుగా వ్యవహరించారు మరియు ఈవెంట్ యొక్క గొప్ప విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.మిస్టర్ & మిస్ చాణక్య – 2026" అనేది మేధోపరమైన అంచనాను నాయకత్వ శిక్షణ మరియు నైతిక అవగాహనతో మిళితం చేసిన ఒక అద్భుతమైన చొరవగా నిలిచింది. ఈ కార్యక్రమం క్యాంపస్‌లోని అత్యుత్తమ ఐకాన్‌లను గుర్తించడమే కాకుండా, నమ్మకంగా కమ్యూనికేటర్లు, విశ్లేషణాత్మక ఆలోచనాపరులు మరియు జాతీయ అభివృద్ధికి మరియు ప్రపంచ స్థిరత్వానికి అర్థవంతంగా దోహదపడటానికి సిద్ధంగా ఉన్న సామాజికంగా బాధ్యతాయుతమైన పౌరులను అభివృద్ధి చేయడంలో ఆంగ్ల విభాగం యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది.



## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారి సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు..





బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి సమక్షంలో కొలిమిగుండ్ల మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎర్రగుడి గ్రామానికి చెందిన వైసీపీ నేతలను మంత్రి గారు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి, వారికి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మంత్రి గారి నాయకత్వంలో బనగానపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రేరణ పొందినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

**ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు:** నిమ్మకాయల రంగయ్య, వై శేఖర్, వై ప్రమోద్, వై లాజర్, ఎం బాబయ్య, తలారి రామ్మోహన్, ఎం చిన్న హాజీ హోలీ, కే రాజశేఖర్, కంపిల్ల చిన్న సుబ్బారాయుడు, చాకలి పెద్ద సుబ్బారాయుడు, డి కొండయ్య, పి రఘునాథరెడ్డి, వై రాజు, ఎం పుల్లయ్య, పి నరేంద్ర, పి వెంకట్ రెడ్డి, ఎం వెంగల్రెడ్డి, పి రామ్మోహన్ రెడ్డి, పి రఘునాథరెడ్డి, పి ఓబులేషు, ఎన్ విజయభాస్కర్ తదితరులు.



## కేసీ లో పడి యువకుడు గల్లంతు





**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 1:** కర్నూలు కడప కాలువలో ఈత కొట్టడానికి కాలువలో పడి యువకుడు గల్లంతైన సంఘటన బండి ఆత్మకూరు మండలంలో ఆదివారం నాడు జరిగింది. ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం శివరామపురం గ్రామానికి చెందిన నారి పెద్ది హేమంత్(17) అనే యువకుడు ఈత కొట్టడానికి సింగవరం కేసీ కెనాల్ వద్ద దిగినట్లు తెలుస్తోంది. కడప కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో యువకుడు కాలువలో మునిగిపోయి గల్లంతయ్యాడు. గల్లంతైన యువకుడు హేమంత్ పల్లె సృజన స్వచ్ఛంద సేవా సంస్థ పేరుతో 56వ చిన్న శోదయాత్ర జ్ఞాన యాత్ర గ్రామాల శోధన కార్యక్రమం పేరుతో కొందరు వ్యక్తులు నిర్వహిస్తున్న కార్యక్రమం లో మూడు రోజులపాటు వీరితో సంఘర్షణకు వచ్చినట్లుగా తెలుస్తుంది. పాణ్యం మండలం సుగాలి మెట్ట దగ్గర శుక్రవారం 20 మంది గ్రూపుగా ఏర్పడి ప్రారంభమైన యాత్ర శనివారం రాత్రి బండి ఆత్మకూరు మండలం సింగవరం గ్రామంలో బస చేసినట్లుగా తెలియ వచ్చింది. ఆదివారం ఉదయం బండి ఆత్మకూరుకు వస్తూ హేమంత్ ఈత కొట్టడానికి కేసీ కెనాల్ లో దూకాడని ఈ నీటి ఉధృతి ఎక్కువ ఉన్నందున కాలువలో పడి గల్లంతయ్యాడని సహచరులు పేర్కొన్నారు. వీరి బృందానికి బ్రిగేడియర్ పోగుల గణేశం అనే వ్యక్తి శోధాయాత్రను నడిపిస్తున్నట్లుగా బృందం సభ్యులు పేర్కొన్నారు. కేసీ కాలువలో హేమంత్ అనే యువకుడు గల్లంతయిన సమాచారం తెలిసిన వెంటనే ఎస్సై జగన్మోహన్ పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు.డ్రోన్ టీంతో పాటు పాతాలగంగ బృందం సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికి హేమంత్ ఆచూకి లభించలేదు. కాలువలో ఎనిమిది అడుగుల లోతులో నీటి ప్రవాహం ఉండటంతో హేమంత్ చాలా దూరం నీటిలో కొట్టుకొని పోయి ఉంటాడని అధికారులు భావిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే కాలువలో నీటి సామర్థ్యాన్ని తగ్గించారు. మద్దిలేరు వాగు వద్ద ఉన్న గండ్లను కూడా ఎత్తివేసి నీటిని దిగువ ప్రాంతానికి వదిలే ప్రయత్నాలు చేశారు. సాయంత్రం నాటికి కాలువలో ఆరడుగుల నీటి సామర్థ్యం మాత్రమే ఉంది. అయినప్పటికీ అందరూ హేమంత్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతూనే ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం ...ఎమ్మెల్యే





### మండలంలోని వివిధ గ్రామాల బాధితులకు రూ 6,33,463ల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ. బాధితులు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి... గిత్త.

**జూపాడుబంగ్లా: మార్చి1:( నంది పత్రిక ):** మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని అనారోగ్య బారినపడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి స్థానిక ఎమ్మెల్యే సిఫారసుతో మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గిత్త జయ సూర్య బాధితులకు ఆదివారం ఇంటింటికి వెళ్లి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు . మండ్లేము గ్రామానికి చెందిన షేక్ ఫరీదా కు రూ 79670ల చెక్కును, మరియు గుండ్రెడ్డి సుజాత కు రూ 145000లు, మరియు మల్లె పోగు సహస్ర కు రూ 61572 ల చెక్కును అందజేశారు. తంగడంచ గ్రామానికి చెందిన కొమ్ము వెంకటరమణమ్మ కు రూ64498 లు, తప్పేట సురేఖ కు రూ26084 లు గొంగోడు చిన్న నాగన్నకు రూ 101365 లు, పి లింగాపురం గ్రామానికి చెందిన పోచ మహేందర్ రెడ్డి కి రూ41871 లు వెన్నెం హనుమంత రెడ్డికి రూ223403 లు టిడిపి మండల నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ వివిధ రోగాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. బాధితులు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందజేసిన నిధులను తమ ఆరోగ్యలకే ఖర్చు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్ల యాదవ్, మండల టిడిపి కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి , సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, తర్తూరు రమణారెడ్డి, తర్తూరు దేవాదాయ కమిటీ చైర్మన్ మండడి నారాయణరెడ్డి, పారుమంచాల దేవ సహాయం, రమేష్ రెడ్డి, రవీంద్రారెడ్డి పరమేశ్వర్ రెడ్డి, మండడి దొరబాబు రెడ్డి, రమణారెడ్డి, గోపాల్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ప్రసన్న, ఎంపీడీవో గోపికృష్ణ, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోరుమామిళ్ల గ్రంథాలయానికి కలర్ ప్రింటర్ వితరణ

**పోరుమామిళ్ల, మార్చి 01( నంది పత్రిక):** పోరుమామిళ్లలోని విజయ ఉన్నత పాఠశాలలో 2002–03 లో చదివిన పూర్వ విద్యార్థులు పోరుమామిళ్లలోని గ్రంథాలయానికి 16 వేల రూపాయల విలువచేసే ప్రింటర్ ను ఆదివారం లైబ్రేరియన్ పఠాన్ అఫ్రిది చేతుల మీదుగా గ్రంథాలయానికి అందచేశారు. వెంకటసుబ్బయ్య, సీతా హరిప్రసాద్, బాలకృష్ణ తదితరులు గతంలో ఈ లైబ్రరీ పాఠకులుగా ఉండి ప్రస్తుతం సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా, టీచర్లుగా, వ్యాపారస్తులుగా స్థిరపడ్డారు. వీరందరూ తమ జీవితంలో పేదరికం అంటే ఏమిటో చవిచూసిన వారే.అందుకే తమలాగే గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, నిరుద్యోగులకు ఉపయోగపడేలా తమ వంతుగా ఎంతో కొంత సాయం చేయాలని సంకల్పించి స్నేహితులందరూ కలిసి లైబ్రరీకి ప్రింటర్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాసిం వల్లి, సిపిఎం నాయకులు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ... టెట్, డీఎస్సీ, ఎస్సై లాంటి వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు లైబ్రరీలోని పుస్తకాలతో పాటు ప్రింటర్ సేవలను కూడా వినియోగిం చుకుని తమ ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలన్నారు. విజయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులుప్రింటర్ వితరణ చేసి లైబ్రరీకి తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు వారు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ గ్రంథాలయ సేవల ద్వారా ఈరోజు తామందరం ఈ స్థితిలో ఉన్నామని, అలాగే సామాజిక మాధ్యమాల మోజులో పడి కాలాన్ని వృధా చేయకుండా గ్రంథాలయానికి వచ్చి ఇక్కడి సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ పాఠకులు పవన్ కుమార్, ఖదీర్ బాష, అబ్దుల్ హుస్సేన్, సంజీవరెడ్డి పాల్గొన్నారు



# జనసేన 'ఉద్యమి' సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం కార్యకర్తలకు భరోసా






**పోరుమామిళ్ల మార్చి 01 (నంది పత్రిక )**జనసేన పార్టీ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని 'ఉద్యమి' పేరుతో ప్రారంభించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. 'ఉద్యమి' సభ్యత్వం తీసుకున్న వారికి భద్రతా భరోసాగా ఆర్థిక సహాయం అందించనున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి: సహజ మరణం సంభవిస్తే రూ. 1,00,000,అనుకోని ప్రమాదంలో మరణిస్తే రూ. 5,00,000 ప్రమాదంలో గాయపడితే రూ. 50,000,పూర్తిగా వైకల్యం కలిగితే రూ. 2,00,000.పార్టీ సభ్యత్వం తీసుకోవాలనుకునే వారు ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో,నామిని ఆధార్,సభ్యత్వ రుసుము రూ. 400

శాశ్వత ఫోన్ నంబర్, ఇవన్నీ సమర్పించవలెను. ఈ సభ్యత్వ కార్యక్రమంపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత నాయకులను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

**సంప్రదించండి:** పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య

ఫోన్: (7075438072),(82470 26497),(91 94946 88475), (91 95731 19468),(91 80745 96356),(82470 26497), (9741331526)

# రాయలసీమ విద్యా రంగంలో సరికొత్త మైలురాయి





**అంతర్జాతీయ ప్రమాణాలతో 'శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్' ప్రారంభం**

**24వ వార్షికోత్సవం 'ప్రవాహ్' వేడుకల్లో భాగంగా నూతన క్యాంపస్ ప్రారంభోత్సవం**

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**15 ఏళ్ల కల సాకారమైంది డా. పి. దస్తగిరి రెడ్డి**

నంద్యాల సిటీ బ్యూరో మార్చి 01 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లా విద్యా చైతన్యానికి మారుపేరుగా నిలిచిన శ్రీ గురురాఘవేంద్ర విద్యాసంస్థల ప్రస్థానంలో మరో సువర్ణ అధ్యాయం మొదలైంది. గోస్పాడు మండలం బాబానగర్ వద్ద సుమారు 18 ఎకరాల సువిశాల ప్రాంగణంలో, అత్యాధునిక వసతులతో నిర్మించిన "శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్" ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. శ్రీ గురురాజా కాన్సెప్ట్ స్కూల్ 24వ వార్షికోత్సవ వేడుకలు 'ప్రవాహ్' సందర్భంగా ఈ నూతన అంతర్జాతీయ పాఠశాల ప్రాంగణాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వేడుకలో గౌరవ అతిథులుగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణా రెడ్డి, డాక్టర్ రవికృష్ణ, షేక్షావలి రెడ్డి, మౌలాలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అతిథులకు విద్యార్థినులు పూర్ణకుంభంతో, పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా. పి. దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే తన 15 ఏళ్ల కల నేడు సాకారమైందని తెలిపారు. అమెరికా, దుబాయ్, సింగపూర్ వంటి దేశాల్లోని విద్యా విధానాలను అధ్యయనం చేసి, అక్కడి ప్రమాణాలను మన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. తన కుమారులు షేక్షావలి రెడ్డి, మౌలాలి రెడ్డిల పర్యవేక్షణలో ఈ ప్రాంగణం రూపుదిద్దుకుందని, ప్రస్తుతం 0 నుండి 8వ తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నామని, భవిష్యత్తులో ఇంటర్ వరకు విస్తరిస్తామని వెల్లడించారు. ఎన్జీఓ కాలనీలోని శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ మరియు గురు రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ యధావిధిగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ప్రాంత విద్యా చరిత్రలో ఇదొక చారిత్రాత్మక ఘట్టమని కొనియాడారు. నంద్యాల ఖ్యాతి "ఒకప్పుడు కేవలం వ్యాపారానికి పరిమితమైన నంద్యాల, నేడు డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి గారి కృషితో దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంలోనూ, విద్యా రంగంలోనూ ఒక బ్రాండ్‌గా మారిపోయిందని . ఇక్కడ చదివిన విద్యార్థులు దాదాపు 43 వేల ఉద్యోగాలు సాధించి దేశంలోని అన్ని బ్యాంకుల్లో ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. "రాయలసీమ విద్యార్థులు క్వాలిటీ ఎడ్యుకేషన్ కోసం బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, బాబానగర్ వంటి గ్రామీణ ప్రాంతంలో 18 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి వసతులతో పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయని అన్నారు . కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇక్కడ క్రీడా సౌకర్యాలు, ఆధునిక బోధన అందించడం గొప్ప విషయం అన్నారు. "విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలపై దస్తగిరి రెడ్డి గారు చూపే శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని . ఇలాంటి విద్యాసంస్థలు మరిన్ని రావాలని, ప్రభుత్వ పరంగా కూడా విద్యా రంగానికి అన్ని విధాలా సహకారం ఉంటుందని" మంత్రి ఫరూక్ తెలిపారు. అనంతరం షేక్షావలి రెడ్డి, మౌలాలి రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, ప్రజలను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'శివ.. శివ.. శంకర..' అనే నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభను, క్రమశిక్షణను చూసి తల్లిదండ్రులు, అతిథులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.










# లింగాపురంలో పోలీసుల కార్డెన్ సెర్చ్



బండిఆత్మకూరు నందిపత్రిక మార్చి1: నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు,ఏ ఎస్ పి మందా జావళి సూచనల మేరకు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున లింగాపురం గ్రామంలో ఎస్సై జగన్మోహన్ పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి ఇళ్లను తనిఖీ చేశారు ద్విచక్ర వాహనాలకు సరియైన ధ్రువపత్రాలు లేని కారణంగా జరిమానా విధించారు 11 అక్రమ మద్యం బాటీలు స్వాధీనం చేసుకొని వల్లేపు ఈశ్వరయ్య అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తదనంతరం గ్రామంలో గ్రామస్తులందరినీ సమైక్యపరిచి ఒక సమావేశాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు,సైబర్ భద్రత, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలు, కొత్త చట్టాల ఏర్పాటు తదితర వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.



# ఇఫ్తార్ విందు అనాధ మహిళలకు చీరల పంపిణీ..

## జకాత్ ప్రాముఖ్యతపై నాయకుల వివరణ..



వెలుగోడు, మార్చి 01 (నంది పత్రిక): వెలుగోడు పట్టణంలోని బాషానగర్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పిట్టల ఇబ్రహీం, పిట్టల నూరుల్లా ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. తమ కుటుంబ సభ్యుల సహకారంతో ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగుతున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ, రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైన నెల అని, ఉపవాసం ద్వారా ఆత్మశుద్ధి, సహనం, క్రమశిక్షణ పెంపొందడం గురించి వివరించారు. ఈ నెలలో పేదలను ఆదుకోవడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, అనాధలువితంతువులకు అందించడం అత్యంత పుణ్యకార్యమని పేర్కొన్నారు. అలాగే జకాత్ గురించి వివరిస్తూ, ప్రతి సామర్థ్యవంతుడైన తన సంపాదనలో ఒక నిర్దిష్ట ముస్లిం పేదలకు అందించడం ఇస్లాం మతంలో కర్తవ్యమని తెలిపారు. జకాత్ ద్వారా సమాజంలో ఆర్థిక సమానత్వం పెరుగుతుందని, ధనవంతులుపేదల మధ్య అంతరాలు తగ్గుతాయని చెప్పారు. రంజాన్ మాసంలో జకాత్ ఇవ్వడం ద్వారా సమాజంలో సోదరభావం, ఐక్యత బలపడుతుందని వారు వివరించారు. అనంతరం సుమారు 100 మంది అనాధ వితంతువులకు మరియు ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సమాజంలో నిరాధారులకు తోడ్పడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, రైతు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, అవాజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ రఫీ, టిడిపి మైనార్టీ నాయకులు హిదాయత్ అలీ ఖాన్, సిఐటియు నాయకులు నాయక్, మా భాష, సయ్యద్ ముస్తాక్ అహ్మద్, సయ్యద్ నూరుల్లా తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఎస్ఐఆర్‌కు ప్రజల సహకారం కీలకం

## కర్నూలు ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నంది పత్రిక..... ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని, ప్రజల పాత్రే కీలకమని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. ఆదివారం ఆయన ఏ.క్యాంపు మోంటెస్సోరి స్కూల్, కలెక్టరేట్ వెనుక ఇందిరా గాంధీ స్మారక మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన ఎస్ఐఆర్ స్పెషల్ క్యాంపెయిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుకు విలువ పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్‌కు శ్రీకారం చుట్టిందన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన యువత తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, పేర్లలో పొరపాట్లు ఉంటే సవరణ చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. చిరునామా మారిన వారు, కొత్తగా నివాసం ఏర్పరచుకున్న వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా శుద్ధి ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, ఎస్ఈ రమణమూర్తి, సూపరింటెండెంట్లు మంజూర్ బాషా, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులు సి & డి వ్యర్థాలను తీసుకోవద్దు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం



కర్నూలు నంది పత్రిక...... నగర పరిధిలో నిర్మాణ రంగం నుండి వెలువడే సి & డి వ్యర్థాలను ప్రజలు పారిశుద్ధ్య కార్మికులకు అప్పగించవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. ఈ వ్యర్థాల నిర్వహణకు కార్పొరేషన్ ప్రత్యేక విధానం అమలు చేస్తున్నదని తెలిపారు. ఆదివారం బళ్ళారి చౌరస్తా సమీపంలో జరిగిన ఘటనలో ఓ వ్యాపారి, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిని సి & డి వేస్ట్ తీసుకెళ్లాలని కోరగా, తెలియక తీసుకెళ్లిన కార్మికులు కంపాక్టర్‌కు చెడిపోతుందనే ఉద్దేశంతో తిరిగి వెనక్కి ఇచ్చారు. వాగ్వాదం జరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని తరలించారు. అయితే సంబంధం లేని వ్యక్తి వ్యర్థాలను కిందికి దింపుతున్నప్పుడు వీడియో చిత్రీకరించి, సిబ్బంది డబ్బు డిమాండ్ చేశారనే ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో వైరల్ చేయాలనే ప్రయత్నాలపై కమిషనర్ సీరియస్ అయ్యారు. ఈ ఉదంతంపై పూర్తి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్‌కు ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులందరికీ సి & డి వ్యర్థాలు స్వీకరించవద్దని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా నిర్మాణ రంగ వ్యర్థాల నిర్వహణకు కర్నూలు నగరపాలక సంస్థ కొన్నేళ్ల క్రితం సరికొత్త విధానాన్ని అమలు చేసిందని తెలిపారు. సి & డి వ్యర్థాలను కార్పొరేషన్ తరపున తరలించేందుకు, ట్రాక్టర్‌కు రూ.500 నామమాత్రపు రవాణా చార్జీలు చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు. వ్యర్థాల తరలింపుకు 9100030250 లేదా 7422992299 నంబర్లకు సంప్రదించాలని సూచించారు. నగర ప్రజలు నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

## చేయి కలిపిన ఎయిర్ టెల్, గూగుల్... ఎందుకంటే...!

దేశీయ టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్, టెక్ దిగ్గజం గూగుల్ తాజాగా కీలక ఒప్పందాన్ని ప్రకటించాయి. దేశంలోని కోట్ల మంది మొబైల్ వినియోగదారులకు మరింత సురక్షితమైన, ఆకర్షణీయమైన మెసేజింగ్ అనుభవాన్ని అందించేందుకు ఈ రెండు సంస్థలు చేతులు కలిపాయి. ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్‌ను, గూగుల్ రిచ్ కమ్యూనికేషన్ సర్వీసెస్ (ఆర్సీఎస్) ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించడం ద్వారా డిజిటల్ మోసాలకు చెక్ పెట్టనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆండ్రాయిడ్ యూజర్లు 'గూగుల్ మెసేజెస్' యాప్ ద్వారానే మెరుగైన ఆర్సీఎస్ సేవలను పొందే వీలుంది. ఇందులో హై-క్వాలిటీ ఫొటోలు, వీడియోలను షేర్ చేసుకోవడంతో పాటు, మెసేజ్ రియాక్షన్స్ వంటి అధునాతన ఫీచర్లు లభిస్తాయి. అయితే వినోదంతో పాటు భద్రతకే ఈ ఒప్పందంలో పెద్దపీట వేశారు.

# శనగ రైతుకు కలసిరాని ధర

## దిగుబడి బాగా వచ్చినప్పటికీ ధర లేకపోవడంతో పంటను గోదాములలో నిలువ చేస్తున్న రైతులు



కోవెలకుంట్ల మార్చి 1 నంది పత్రిక కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ కోవెలకుంట్ల బనగానపల్లె దొర్నిపాడు ఉయ్యాలవాడ సంజామల అవుకు కొలిమిగుండ్ల మండలాల్లో రైతులు ఎక్కువగా సెనగ పంటను సాగు చేస్తున్నారు. కోయిలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ లోని భూములన్ని నల్లరేగడి భూములు కావడంతో ఇక్కడి రైతులు రబీ లో శనగ పంటను ఎక్కువగా సాగు చేస్తూ వస్తున్నారు గత ఏడాది నవంబర్ నెలలో కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్లో సుమారు లక్ష ఎకరాల్లో రైతులు శనగ పంటను పండించారని వ్యవసాయధికారులు తెలియజేశారు. జనవరి ఫిబ్రవరి నెలలో సెనగ కోతలు మొదలుపెట్టిన రైతులు దిగుబడి ఆసజనకంగా ఉండడంతో కష్టాలు తీరుతాయని ఆశించారు. అయితే మార్కెట్లో రైతులు ఆశించిన మేరకు పంటకు ధర లేకపోవడం క్వింటాల్ ధర రూ 5000 మాత్రమే ఉండడంతో ఆ ధరకు అమ్మలేక రైతులు పంటను గోదాములలో నిలువ చేసుకుంటున్నారు. ఈ ఏడాది శనగపంట దిగుబడి ఒక ఎకరాకు 9 నుంచి 10 క్వింటాల్ దాకా వచ్చాయి. ఈ లెక్కన కోయిలకుంట వ్యవసాయ సబ్ డివిజన్లో రబిలో సాగుచేసిన లక్ష ఎకరాలకు లక్ష టన్నుల వరకు దిగుబడి వచ్చినట్టు వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు.

**ప్రభుత్వ మద్దతు ధరకు ముందుకు రాని రైతులు**



శనగ రైతును ఆదుకునేందుకు ఇటీవల ప్రభుత్వము మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది క్వింటాల్కు రూ.5785 రూపాయలు ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించేందుకు ముందుకు రావడం లేదు. అంతేకాకుండా ప్రభుత్వానికి అమ్మేందుకు రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పెట్టడంతో దాని మీద అవగాహన లేని రైతులు ముందుకు రాలేకపోతున్నారని కొంతమంది రైతులు అంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఆశాజనకమైన ధర వచ్చేంతవరకు గోదాములో నిలువ చేసుకోవాలని రైతులు భావించి సెనగను గోదాములలో నిలువ చేస్తున్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలి





### జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**కర్నూలు, నంది పత్రిక...**మఉమ్మడి కర్నూలు జిల్లాలో వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.. గ్రామీణ నీటి సరఫరా, విద్య, ప్రజా పంపిణీ వ్యవస్థ అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది..ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య లేకుండా హ్యాండ్ పంప్‌లను (చేతి పంపులు) వినియోగంలోకి తీసుకురా వాలన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో అవసరమైన మెటీరియల్ కొనుగోలు చేసి, చేతి పంపులను సిద్ధం చేయాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఫ్లోరైడ్ సమస్యను నివారించడం, తాగునీటి వనరులు లేని గ్రామాలకు నీరు అందించడమే సుజల ప్లాంట్ల ముఖ్య ఉద్దేశ్యం అని, కోడుమూరు, తుగ్గలి, కృష్ణగిరి, వెల్దుర్తి, కౌతాళం, నందవరం, హొళగుంద, నందికొట్కూరు మండలాల్లో మదర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, నీటిని సరఫరా చేయాలని కోట్లాది రూపాయలను ఖర్చు చేశారన్నారు. అయితే ప్రస్తుతం వీటి నిర్వహణ సరిగా లేదని, వీటిని పని చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఈ 8 మండలాల్లో ఎన్ని ప్లాంట్లు పని చేస్తున్నాయి? వాటి స్థితిగతులు ఏమిటి? అనే దానిపై పూర్తి వివరాలు అందించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషిచేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు.పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న అదనపుగదులు, టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా కస్తూర్బా పాఠశాలల్లో సీట్ల పెంపు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి మాట్లాడుతూ జిల్లాలో వేసవిలో తాగు నీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల కు జనవరి 10 వరకు తుంగభద్ర నీటిని విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం 70 శాతం నీటితో నిండి ఉన్నాయని కలెక్టర్ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఏప్రిల్ రెండో వారం నుండి మళ్ళీ నీటిని తుంగభద్ర నుండి విడుదల చేయాలని కోరామని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో 6 మండలాల్లో సుజల స్రవంతి మదర్ ప్లాంట్ లకు సంబంధించి స్టేటస్ రిపోర్ట్, నిధుల ప్రతిపాదనలను పది రోజుల్లోపు పంపించాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. దేవనకొండ మండలంలో మోడల్ స్కూల్ లేదని జడ్పీటీసీ సభ్యులు ప్రస్తావించగా, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.18 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం లో భాగంగా 1,61,000 మంది నిరక్షరాస్యులను గుర్తించి, 16,000 మంది వాలంటీర్ల ద్వారా వారికి గత రెండు నెలలుగా విద్యను బోధించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. సభ్యులు లేవనెత్తిన అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ పాణ్యం మండలం తమ్మరాజుపల్లెలో పైప్‌లైన్ పనుల కోసం జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.4 లక్షలు మంజూరు చేయాలని కోరామని, ఇప్పటి వరకు నిధులు మంజూరుంచే యలేదన్నారు.. వేసవి కాలం దృష్ట్యా, ఇప్పుడైనా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. గడివేముల మండలం కరిమద్దల గ్రామంలో కొత్తగా బోరు వేయడంతో పాటు పైప్‌లైన్ పనుల కోసం రూ.5 లక్షల నిధులు అవసరమని, గని గ్రామంలో వాల్మీకి వీధిలో నీటి సమస్య ఉందని కనీసం రూ.4 లక్షలు అవసరమన్నారు.. ఈ మూడు ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా జెడ్పీ నిధుల నుండి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.గత ప్రభుత్వ హయాంలో 2021 సెప్టెంబర్‌లో అలగనూరు రిజర్వాయర్ గండి పడిందని, అప్పట్లో కేవలం రూ.3 కోట్లతో పూర్తి కావాల్సిన పనులు, జూ పనులు ఆగిపోవడం వల్ల ఇప్పుడు పూర్తి చేయడానికి రూ.36 కోట్లు అవుతోందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.36 కోట్లను మంజూరు చేస్తూ, త్వరలోనే జీవో (+ూ) కూడా రాబోతుందన్నారు. పాణ్యం మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ హాస్టల్ కు ప్రభుత్వం ఇప్పటికే ల్యాబ్ లు, అదనపు గదుల కోసం ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసిందన్నారు. కేవలం టాయిలెట్ల సౌకర్యం మెరుగుపరచాలని కలెక్టర్ ను కోరారు. పాణ్యంలోని గిరిజన హాస్టల్‌లో కూడా ఇతర అభివృద్ధి పనులు జరిగాయని, కేవలం టాయిలెట్ల నిర్మాణం మాత్రమే పెండింగ్‌లో ఉందని వాటిని కూడా పూర్తి చేయాలని నంద్యాల కలెక్టర్ ను కోరారు. రాష్ట్ర కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప మాట్లాడుతూ గత సమావేశంలో కోరిన విధంగా ఆదోని మండలం చిన్న హరివాణం గ్రామంలో పైపులైన్ పనుల కోసం రూ.80 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పైపులైన్ పనులు పూర్తయ్యాయని, నిన్నటి నుండి గ్రామానికి నీటి సరఫరా కూడా ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం ఎండాకాలం దృష్ట్యా ూా ట్యాంకుల రిపేరు కోసం టెండర్లు పిలుస్తున్నారని, అయితే కొందరు 40% నుండి 50% తక్కువ (శ్రీవంం) ధరకే టెండర్లు వేస్తున్నారన్నారు. ఇంత తక్కువ ధరకు టెండర్లు తీసుకుంటే పనుల్లో నాణ్యత ఉండదని, నాణ్యతతో పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తుంగభద్ర డ్యామ్ గేట్ల రిపేరు వల్ల జనవరి 15 నుండి నీటి సరఫరా ఆగిపోయిందని, గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చేందుకు తుంగభద్ర డ్యామ్ నుండి తాగునీటిని విడుదల చేయించాలని కోరారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ మరియు అనుబంధ శాఖల 2025-2026 ఆర్థిక సంవత్సరపు సవరణ బడ్జెట్ మరియు 2026 - 2027 ఆర్థిక సంవత్సరపు అంచనాల బడ్జెట్ సంగ్రహమునకు సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# పేద ముస్లిం కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయం



### ఎన్ఎండి ఫిరోజ్

### నంద్యాలలో ఘనంగా రంజాన్ ఈద్ కిట్ల పంపిణీ

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 1 ( నంది పత్రిక )** నంద్యాల ... పేద వారు కూడా రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో నంద్యాల జమీయతే ఉలేమా హింద్ మరియు నంద్యాల జిల్లా ఇమాముల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రంజాన్ ఈద్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నంద్యాలలో ఘనంగా జరిగింది. ఆలమీ సదర్ జమీయత్ ఉలమా ఎ హింద్ హజ్రత్ మౌలానా అర్షద్ మదని సాహెబ్ దామత్ బర్కాతుహుం సుబే ఆంధ్ర తెలంగాణ సదర్ హజరత్ మౌలానా ముఫ్తీ గయాసుద్దీన్ సాహెబ్ రెహ్మానీ వ ఖాస్మీ దామత్ బర్కాతుహుం సుబే ఆంధ్ర తెలంగాణ జనరల్ సెక్రటరీ హజరత్ మౌలానా ముఫ్తీ మెహమూద్ జుబేర్ ఖాస్మీ దామత్ బర్కాతుహుం వారి యొక్క మార్గదర్శకత్వంలో నంద్యాల కుబ్రా మసీదు నందు జిల్లా ఇమాముల సంఘం మరియు జమీయతే ఉలేమా హింద్ అధ్యక్షులు మౌలానా అంజద్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పేద కుటుంబాలకు 150 రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు తోడ్పాటు అందించడం గొప్ప విషయమని ఎన్ఎండి ఫిరోజ్ కొనియాడారు.

**సంస్థల సేవలు:** జమీయతే ఉలేమా హింద్ సంస్థ సామాజిక సేవలో ఎప్పుడూ ముందుంటుందని, వారి సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేద ముస్లిం సోదరుడు పండుగ పూట ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఈ కిట్లను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జమీయతే ఉలేమా హింద్ ప్రతినిధులు అబూబకర్ సిద్ధిఖీ సాహెబ్, మౌలానా మెహబూబ్ బాషా సాహెబ్, మౌల్వి అబ్దుల్ రావుఫ్ సాహెబ్, హాఫీజ్ అబ్దుల్ సలాం సాహెబ్, హాజీ ఇలియాస్ సాహెబ్ చాబూల్, హాఫీజ్ అబ్దుల్ రజాక్ ,హాఫీజ్ అబ్దుల్ రెహమాన్, హాఫీజ్ ఖాజా, మౌలానా జబీహుల్లా, మౌలానా అబ్దుల్ కలాం, హాఫీజ్ అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు



### ములుగు జిల్లాకేంద్రంలో మాదిగ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**ములుగు జిల్లా బ్యూరో మార్చి01( నంది పత్రిక)** ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలుఎ ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఇరుగు పైడి మాదిగ ముఖ్యఅతిథిగా హాజరైన రు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగ ముద్దుబిడ్డలు జాతి కోసం ఎంతోమంది అమరవీరులైనారని వారి ఆశయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ముంజల అన్నారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రకాశం జిల్లాలోని మారుమూల గ్రామంలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల క్రితం ఆవిర్భవించినది అని ముంజల అన్నారు ఈ 30 సంవత్సరాల ఉద్యమ సమయంలో ఎంతోమంది అమరవీరులైనారని ముంజల బిక్షపతి గౌడ్ ఈరోజు జరిగిన అమరవీరుల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడిన ముంజల బిక్షపతి గౌడ్ అమరవీరుల ఆశయాలు కొనసాగించాలని ముంజాల అన్నారు



## దీర్ఘకాలిక సెలవు పై బనగానపల్లె సబ్ రిజిస్టర్

**బనగానపల్లె మార్చి 1 నంది పత్రిక** బనగానపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక సెలవు పై వెళ్లారు దీంతో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను కొనసాగిస్తున్నారు. అయితే సబ్ రిజిస్టర్ ఇంత అకస్మాత్తుగా మెడికల్ లీవ్ పై ఎందుకు వెళ్ళాడు అనేది ఎవరికి అర్థం కావడం లేదని కొందరు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బనగానపల్లెకు మరికొద్ది రోజుల్లో కొత్త రిజిస్టర్ వస్తాడని కార్యాలయ అధికారులు తెలియజేశారు.

## తిమ్మాపురంలో విత్తన పశువు దగ్ధం

### సుమారు రూ.60,000 పైగా నష్టం





**మహానంది మార్చి 01 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బోడెద్దుల ఆంజనేయులు అనే రైతుకు చెందిన విత్తనం పసుపు ప్రమాదవశాత్తు కాలిపోయింది. గ్రామ సమీపం లోని పోలేరమ్మ గుడి వద్ద విత్తన పశువును ఉంచుకోగా కాలిపోయిందని రైతు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.60 వేల పైగా నష్టం వాటిల్లిందన్నారు.ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు అంటించారా ?అనే వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

## రైతుల పొలాల్లో బోర్లు తవ్వుతున్న ఓ ఎన్ జి సి సంస్థ



**కోవెలకుంట్ల మార్చి 1 నంది పత్రిక** కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్లోని హరివరము కంపమల్ల క్రిష్టిపాడు గోవిందిన్నె గ్రామాల్లో రైతుల పొలాల్లో ఓఎన్జిసి సంస్థ సిబ్బంది బోర్లను తవ్వుతున్నారు ఈ బోర్లు 70 నుంచి 90 అడుగుల లోతులో తవ్వి మట్టి నమూనాలు సేకరించి తీసుకుపోతున్నారు.

**రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వని రెవెన్యూ అధికారులు** కేంద్ర ప్రభుత్వం చే రైతుల పొలాల్లో బోర్లు తవ్వుతున్న ఓఎన్జిసి సంస్థ గురించి స్థానిక రెవెన్యూ అధికారులు రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో రైతులు తమ భూములను తవ్వుతున్నప్పటికీ ఏమి చేయలేని స్థితిలో ఉన్నారని కొంతమంది రైతులు అంటున్నారు ఓఎన్జిసి సిబ్బంది బోర్ల వాహనాలతో గ్రామాలకు వెళ్ళినప్పుడు ఆ గ్రామంలోని రైతుల భూములకు సంబంధించిన యజమానులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారు గతంలో చేసుకున్న సర్వే ప్రకారము భూములలోకి వెళ్లి బోర్లు వేయడంతో రైతులు ఇది ఏమి రైతులకు కనీసమైన చెప్పకుండా వారికి వారే పొలంలోకి పోయి బోర్లు తవ్వుతున్నారని రైతులు వాపోయారు

## పాణ్యం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం


### పాణ్యం నియోజకవర్గ గౌరు చరిత రెడ్డి



**కల్లూరు నంది పత్రిక.....** పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ పాణ్యం మండలం తమ్మరాజుపల్లెలో పైప్‌లైన్ పనుల కోసం జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.4 లక్షలు మంజూరు చేయాలని కోరామని, ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదన్నారు.. వేసవి కాలం దృష్ట్యా, ఇప్పుడైనా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. గడివేముల మండలం కరిమద్దల గ్రామంలో కొత్తగా బోరు వేయడంతో పాటు పైప్‌లైన్ పనుల కోసం రూ.5 లక్షల నిధులు అవసరమని, గని గ్రామంలో వాల్మీకి వీధిలో నీటి సమస్య ఉందని కనీసం రూ.4 లక్షలు అవసరమన్నారు.. ఈ మూడు ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా జెడ్పీ నిధుల నుండి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.గత ప్రభుత్వ హయాంలో 2021 సెప్టెంబర్‌లో అలగనూరు రిజర్వాయర్ గండి పడిందని, అప్పట్లో కేవలం రూ.3 కోట్లతో పూర్తి కావాల్సిన పనులు, జూ పనులు ఆగిపోవడం వల్ల ఇప్పుడు పూర్తి చేయడానికి రూ.36 కోట్లు అవుతోందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.36 కోట్లను మంజూరు చేస్తూ, త్వరలోనే జీవో (+ూ) కూడా రాబోతుందన్నారు. పాణ్యం మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ హాస్టల్ కు ప్రభుత్వం ఇప్పటికే ల్యాబ్ లు, అదనపు గదుల కోసం ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసిందన్నారు. కేవలం టాయిలెట్ల సౌకర్యం మెరుగుపరచాలని కలెక్టర్ ను కోరారు. పాణ్యంలోని గిరిజన హాస్టల్‌లో కూడా ఇతర అభివృద్ధి పనులు జరిగాయని, కేవలం టాయిలెట్ల నిర్మాణం మాత్రమే పెండింగ్‌లో ఉందని వాటిని కూడా పూర్తి చేయాలని నంద్యాల కలెక్టర్ ను కోరారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో 4న చలో విజయవాడ

### ఆళ్లగడ్డ తాలూకా ఏపీ డబ్లు జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి సల్లేపల్లి మల్లికార్జున రెడ్డి




**శిరివెళ్ల :(నంది పత్రిక)** ఏపీడబ్ల్యూజేఎఫ్ పిలుపుమేరకు మార్చి 4 నిర్వహిస్తున్న జర్నలిస్టుల ఆత్మ గౌరవ హక్కుల సాధనకై చలో విజయవాడ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని కోరుతూ సిరివెళ్ల మండల కేంద్రంలో ఆదివారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సహచర మీడియా మిత్రులతో సమావేశమై మార్చి 4న పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎటువంటి జీతాలు అలవెన్స్ లు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధనకై ఏపీడబ్ల్యూజేఎఫ్ రణభేరి మోగించిందన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మన హక్కుల కోసం వెలుగెత్తి చాటాలని మన ఆత్మ గౌరవ నినాదాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిలో వినిపించాలని సల్లేపల్లి మల్లికార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రింట్ మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కోర్టు నుంచి భారీ ఊరట లభించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం పట్ల ఆమె సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే దివంగత నందమూరి తారకరత్న అర్ధాంగి అలేఖ్యారెడ్డి .. కవితను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కవిత కుటుంబ సభ్యులతో కలిసి ఆమె విజయోత్సవంలో పాల్గొన్నారు.

# సుజల ప్లాంట్ల పనితీరుపై సమగ్ర నివేదిక ఇవ్వండి





## 10వ తరగతిలో 100 % ఉత్తీర్ణత లక్ష్యం

### జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**నంద్యాల బ్యూరో, మార్చి 01(నంది పత్రిక):-** జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య నివారణతో పాటు తాగునీటి వనరులు లేని గ్రామాలకు శుద్ధజలాన్ని అందించడమే సుజల ప్లాంట్ల ప్రధాన లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గారి అధ్యక్షతన గ్రామీణ నీటిసరఫరా, విద్యాశాఖ, పౌర సరఫరాలు, 2025–26 ఆర్థిక సంవత్సరపు సవరణ బడ్జెట్ మరియు 2026–27 ఆర్థిక సంవత్సరపు అంచనాల బడ్జెట్ తదితర అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి ఉభయ జిల్లాల జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను పూర్తిగా నివారించడం తో పాటు తాగునీటి వనరులు లేని గ్రామాలకు శుద్ధమైన తాగునీటిని అందించడమే సుజల ప్లాంట్ల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎనిమిది మండలాల్లో ఎన్ని సుజల ప్లాంట్లు పనిచేస్తున్నాయి, వాటి స్థితిగతులు ఎలా ఉన్నాయి అనే అంశాలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా రంగానికి సంబంధించి 'నాడు–నేడు' కార్యక్రమం కింద వివిధ పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పూర్తి అయిన పనులకు సంబంధించిన బకాయి బిల్లులను ఆలస్యం లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ సీఈఓ 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించిన బడ్జెట్‌తో పాటు 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులందరూ ఆమోదించాలని కోరారు. అలాగే వివిధ స్థాయి సంఘాలు (స్టాండింగ్ కమిటీలు) తీసుకున్న తీర్మానాలను కూడా సభ ద్వారా ధృవీకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి, తాగునీటి సదుపాయాల మెరుగుదల, విద్యా రంగ బలోపేతం లక్ష్యంగా తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని చైర్మన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**బడ్జెట్ సారాంశం (అన్ని గణాంకాలు కోట్లలో)** 202627 అంచనా బడ్జెట్: సుమారు 724.11 కోట్లు ఆదాయం, 718.77 కోట్లు వ్యయం అంచనా. 202526 సవరించిన బడ్జెట్: 586.03 కోట్లు. 202526 అసలు అంచనా బడ్జెట్ (830.78 కోట్లు)తో పోలిస్తే సవరించిన బడ్జెట్‌లో గణనీయమైన తగ్గుదల నమోదైంది. జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు అభ్యర్థనలు, సమస్యలపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సమగ్రంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూనెపల్లె నుండి కోవెలకుంట్ల వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రహదారి ఇరువైపులా ఉన్న బోర్లు ప్రభావితమవుతున్నాయని స్థానిక ఎంపీపీ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, జాతీయ రహదారి అధికారులతో చర్చించి బోర్ల పునరుద్ధరణకు చర్యలు చేపడతామని తెలిపారు. డోన్ మండలం ఎర్రగుంట్ల గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ, తరగతి గదులు సరిపోక విద్యార్థులు నేలపై కూర్చుని చదువుతున్న పరిస్థితి ఉందని సభ్యులు పేర్కొన్నారు. డెస్కులు, ఇతర కనీస వసతులు అందలేదని దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, అధికారుల బృందంతో స్థల పరిశీలన జరిపించి అవసరమైన సదుపాయాలు, ముఖ్యంగా ఫ్లోరింగ్ పనులు తక్షణమే పూర్తి చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. డోన్ ప్రాంతంలో రేషన్ కార్డులకు పిల్లల పేర్లు చేర్చడంలో సమస్యలు ఉన్నాయని జెడ్పీటీసీ సభ్యుడు వెల్లడించారు. వెంటనే స్పందించిన కలెక్టర్, సచివాలయ సిబ్బంది ద్వారా అర్హుల వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని జిల్లా సరఫరాల అధికారిని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో నాణ్యత నియంత్రణ అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. నీటిలో హార్డ్‌నెస్, రసాయన పరామితులను నిరంతరం పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నియమితంగా తనిఖీలు చేయకపోతే మెంబ్రేన్‌లలో బ్యాక్టీరియా పెరిగి నీరు అనారోగ్యకరంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిర్మాణ పనులు ప్రభుత్వ విభాగం చేపడుతుందే గానీ నిర్వహణ బాధ్యత స్థానిక సంస్థలదేనని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు లేదా జిల్లా పరిషత్‌లు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు. అవసరమైతే ఉన్నత స్థాయి సంస్థలు బాధ్యత తీసుకోవాలన్నారు. డోన్ వాటర్ గ్రిడ్‌ను రూ. 450 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అదనంగా నంద్యాల జిల్లాలో మరో ఐదు వాటర్ గ్రిడ్ల కోసం సుమారు రూ. 2,500 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన డిపిఆర్ పరిశీలన పూర్తై, మంజూరుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొత్తపల్లె మండలంలోని బావాపురం గ్రామంలో తాగునీటి సమస్యపై స్థానికులు చేసిన విజ్ఞప్తిని గమనించి, గతంలో నిలిచిపోయిన పనులను సమీక్షించి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటి సరఫరా కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే సభ్యుల సూచనలు కీలకమని, ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాణ్యం మండలంలోని తమ్మరాజుపల్లె గ్రామంలో పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.4 లక్షలు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్‌ను కోరారు. అదేవిధంగా గడివేముల మండలంలోని పైబొగుల గ్రామంలో బోర్ తవ్వకం, పైప్‌లైన్ ఏర్పాటుకు సుమారు రూ.5 లక్షలు అవసరమని తెలిపారు. అలాగే అదే మండలంలోని వాల్మీకి నగర్‌లోని వాల్మీకి గేరి, బోయ గేరి ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున అక్కడి పనుల కోసం మరో రూ.4 లక్షలు కేటాయించాలని కోరారు. ఇక అలగనూరు రిజర్వాయర్ కట్ట 2021లో తెగిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అప్పట్లోనే మరమ్మత్తులు చేపట్టి ఉంటే సుమారు రూ.3 కోట్లతో పనులు పూర్తయ్యేవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే వరదల ప్రభావంతో నష్టం మరింత పెరగడంతో ప్రస్తుతం మరమ్మత్తుల ఖర్చు సుమారు రూ.36 కోట్లకు చేరిందని తెలిపారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ మొత్తాన్ని కేటాయించిందని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి మరియు సాగునీటి శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేసినట్లు వెల్లడించారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం.

### అందజేసిన బేతంచెర్ల ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు).



**బేతంచెర్ల మార్చి 1 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం గోరుమాను కొండ సమీపంలో వ్యవసాయ కూలీలను ఓర్వ కల్లు మండలం హుసేనాపురానికి పనుల కొరకు తీసుకెళ్తున్న సమయంలో గత శుక్రవారం ప్రమాద వశాత్తు ఆటో బోల్తాపడడంతో ఆటో డ్రైవర్ మధు తో పాటు, మహిళ వ్యవసాయ కూలీలకు తీవ్ర గాయాలు కాగా, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ఆటో డ్రైవర్ మధు చని పోవడమైనది. ఈ విషయం తెలుసుకున్న సహచర ఆటో డ్రైవర్లు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మంచి మిత్రుడిని కోల్పోయమని ఆవేదన చెందారు. ఆదివారం బేతంచర్ల ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎ.మద్దిలేటి స్వామి యూనియన్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలను మధు తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మద్దిలేటి స్వామి మాట్లాడుతూ ఉచిత బీమా సౌకర్యం కల్పించి, మృతుడు మధు భార్య, (కుమారుడు 5 నెలలు) కు ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం. మధు శేఖర్, లారీవర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. రామాంజనేయులు, సంజీవ నాయుడు, కుల్లాయి, మదిలేటి, తిరుమలేష్, రాజశేఖర్, తేజ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, మార్చి, 01(నంది పత్రిక):-** నేడు (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేదికలు.



**కర్నూలు నంది పత్రిక.....** ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు స్థానిక భాస్కర్ నగర్ లో శ్రీ చైతన్య పాఠశాల యందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం సురేష్ మరియు ఆర్ ఐ సీతరామి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి హాజరయ్యారు. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవి రామన్ 1928 ఫిబ్రవరి 28వ రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటా – రని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి సర్. సివి రామన్ మరియు ఏపీజే అబ్దుల్ కలామ్ లాగా గొప్ప శాస్త్రవేత్తలు అయ్యి దేశాభివృద్ధికి తోడ్పడలని తెలిపారు. విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు మరియు సైన్స్ నమూనాలను చాలా చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డీన్ సుబ్బయ్య , ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు , విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రమాదానికి కారణమై కారుతో పరార్ అయిన వ్యక్తి

### ఎమ్మెల్యేను కలిసి సంఘటన వివరించిన బత్తులూరు టిడిపి నాయకులు.



**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని వెంకటాపురం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధ్య 40 వ జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు జయంత్ అను యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు. ప్రమాదానికి కారణమై పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడుదామని నమ్మించి కారు ఓనర్ కార్ తో సహ పరార్ కావడంతో ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి జరిగిన సంఘటన వివరించారు. ఒక్క నిమిషానికి సుమారు 250 వాహనాల రాకపోకలు కొనసాగుతూ నిత్యం రద్దీగా ఉండే రాయలసీమ ఎక్స్ప్రెస్ హైవే పై నిర్లక్ష్యంగా సడన్ బ్రేక్ వేసి, సైడ్ ఇండికేటర్లు కూడా వేయకుండా వెనుక వస్తున్న టూ వీలర్ గాయపడడానికి కారు ఓనర్ కారణం అయ్యారని ఎమ్మెల్యే గారికి వివరించారు. ప్రస్తుతం గాయపడిన అవుకు జయంత్ కు ప్లాస్టిక్ సర్జరీ జరిగిందని, ముఖంపై దవడ భాగంలో నుండి నోటిలోకి గాజు వడకలు దూసుకువెలడంతో నాలుకకు గాయాలైనట్లు ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు ఎమ్మెల్యే గారికి వివరించారు. ప్రమాదానికి కారణమైన కారును కారు ఓనర్ ను శిరివెళ్ల పోలీస్ స్టేషన్ కు పిలిపించి గాయపడ్డ బాధితునికి న్యాయం జరిగేలా చూడాలని బాధిత కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి వివరించారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసతుల కరవు

### మంత్రికి వినతి పత్రం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు



**బనగానపల్లె మార్చి 1నందిపత్రిక** బనగానపల్లె ప్రభుత్వ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆదివారం వినతి పత్రంతో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందులో ప్రధానంగా పిల్లల తాగునీరు అందుబాటులో లేని కారణంగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, పాఠశాల మెయిన్ రోడ్ లో ఉన్నందున ఉదయం సాయంత్రం వాహనాలతో రద్దీగా ఉండడం వల్ల విద్యార్థులు బయటికి వెళ్లేటప్పుడు స్కూల్ కు వచ్చేటప్పుడు ప్రమాదాలకు గురి అవుతున్నారని ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలని, ప్రతి తరగతి గదిలో ఫ్లోరింగ్ కుంగిపోయిందని పాలిష్ బండల కింద తెల్ల జెర్రీలు కొన్ని రకాలైన విషపురుగుల వల్ల విద్యార్థులు పలు రకాల ఇబ్బందులు పడుతున్నారని నాడు నేడు (మనబడి మన భవిష్యత్తు) కింద మంజూరై మధ్యలో నిలిచిపోయిన తరగతి గదుల గురించి తరగతి గదిలో సీలింగ్ బాగా లేనందువలన పెచ్చులు ఊడి కింద పడుతున్నందువల్ల ఇబ్బందులు పడుతున్నారని మరమ్మతుల గురించి వివిధ రకాల సమస్యలను విద్యార్థుల ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి పాఠశాల సమస్యలకు సానుకూలంగా స్పందించారు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు ఆర్ సురేష్ రెడ్డి శివకుమార్ మహమ్మద్ రఫీ సిఆర్పి సుధాకర్ రావు కార్యక్రమం లో ఉన్నారు.

# నంద్యాలలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

### మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు 'కాప్స్ రాక్స్' వినతి



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 1 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో విజయనగర సామ్రాజ్య చక్రవర్తి, సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు తగిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆదివారం నంద్యాల జిల్లా 'కాప్స్ రాక్స్' అడ్మిన్లు మరియు బలిజ సంఘం ప్రతినిధులు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి వినతిపత్రం అందజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంత్రి ఫరూక్ ని కలిసిన ప్రతినిధులు, రాయలసీమను రత్నాల సీమగా మార్చిన అపర భగీరథుడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఉండటం ఈ ప్రాంత గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముఖ్యంగా పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియం సమీపంలో విగ్రహ ఏర్పాటుకు తగిన స్థలాన్ని కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం స్వీకరించిన మంత్రి ఫరూక్ ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు. విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అడ్మిన్ చెన్నంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ "దక్షిణ భారత జవజీవాలను కాపాడిన మహాచక్రవర్తి రాయల వారి ఆశయాలను భావితరాలకు తెలియజేయాలన్నదే మా సంకల్పం అని . నంద్యాలలో భారీ విగ్రహ ఏర్పాటు ద్వారా బలిజల ఐక్యతను చాటి చెప్పాలన్నారు . ఈ కార్యానికి ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి సభ్యులు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్స్ రాక్స్ జిల్లా అడ్మిన్ చెన్నంశెట్టి శ్రీనివాస్, నంద్యాల జిల్లా అడ్మిన్ కామిని మల్లికార్జున, వర్ధన్ శెట్టి రాజారాం, సభ్యులు గుద్దేటి వెంకటేశ్వర్లు, తోట భూపాల్, బద్రి సుబ్బరాయుడు, సింహాద్రి సురేష్ బాబు, అనుముల శ్రీనివాసులు, సాయిరాం, కొప్పుల మురళి, పల్లె భీమ్ శంకర్, పత్తి మహేష్, పత్తి వెంకటేశ్వర్లు, మిడత వెంకటేశ్వర్లు, దేవసం గిరిబాబు, గూడూరు మహేష్, అరిగల్ లింగం, తోట కిట్టు, ఆర్జీఎం సుబ్బయ్య, కొప్పల భూపాల్, కొమ్మ శ్రీహరి మరియు ఇతర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజాపక్షం రిపోర్టర్ కుమార్తెను పరామర్శిన....

### బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 01( నంది పత్రిక)** హనుమకొండలోని రక్షిత్ హాస్పిటల్లో ప్రజాపక్షం ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆలుగొండ రమేష్ చిన్న కుమార్తె జోష్నా, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఈ రోజు హాస్పిటల్‌కు వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా జోష్నా గారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో వివరంగా మాట్లాడి తెలుసుకున్నారు. ఆమెకు అవసరమైన మెరుగైన వైద్యం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్లను కోరారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యల పట్ల ఎప్పుడూ స్పందించే స్వభావం కలిగిన భూక్య జంపన్న, జర్నలిస్టుల సంక్షేమం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. జోష్నా గారు త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి చేరాలని ఆకాంక్షించారు.

# తల్లిదండ్రుల ఆశయాల కోసం భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి



**వెలుగోడు, మార్చి 01 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు విద్యార్థులకు మహిళా హక్కులు, విద్య ప్రాముఖ్యత మరియు రోడ్డు భద్రతపై ఆదివారం అవగాహన కార్యక్రమం జరిగింది.వెలుగోడు పట్టణ శివారులోని కస్తూర్బా పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్, వెలుగోడు ఎస్.ఐ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు తమ భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు పడుతున్నారని, ఆ కష్టానికి ప్రతిఫలం అందజేస్తుంది విద్య మాత్రమే అని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, చెడు అలవాట్లు మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో చెడు వైపు వెళ్లకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుంది. అనంతరం వెలుగోడు అరుగుల వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతి వేగం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అమరవీరుల కు ఘన నివాళి.

**వెలుగోడు మార్చి 01 నంది పత్రిక:** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం వెలుగోడు మండలంలో ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్ పి నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధనకై ప్రాణ త్యాగం చేసిన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.



నంది
సోమవారం 02 - 03 -2026

# అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు..



**జూపాడుబంగ్లా: మార్చి: 1: (నంది పత్రిక)** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకుల ఆధ్వర్యంలో మాదిగల అమరవీరుల దినోత్సవం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ లింగాల రామకృష్ణ మాదిగ, విజ్జి మాదిగ పాల్గొని జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు కన్నీటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు శతాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో విరోచితమైన పాత్రను పోషించిందన్నారు. జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు కన్నీటి నివాళులు అర్పించారు. పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదని జాతి మీద చీకట్లు కొమ్ముకున్నప్పుడు దండోరా అనే ఒక వేగుచుక్క మాదిగ ఆవిడలో అగ్గి పుట్టించిందన్నారు. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరు బాటలో అనేకమంది బిడ్డలు అసువులు భాసారని అన్నారు. మాదిగ అమరవీలను మది నిండా తలుచుకుని ఘనమైన నివాళు లర్పిద్దామని వారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటి చెప్పుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మిద్దె హనోక్, ఎం ఎస్ పి నాయకులు అడ్డాకుల ప్రసాదు మాదిగ, మిద్దె రత్నమయ్య మాదిగ, ఆశ పోగు దేవారం మాదిగ, ప్రేమానందం, అబ్రహం, గురువయ్య, దాస్, లింగాల రమేష్, మల్లె పోగు శీను, రాజు, ఆనందు, పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానంలో చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న ఆలయద్వారాలు మూసివేత



**శ్రీశైలం మార్చి 01(నంది పత్రిక)** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన ఉదయం గం. 6.00ల నుండి రాత్రి గం. 7.30 ల వరకు ఆలయ ద్వారాలు మూసివేయబడతాయి. ఈ కారణంగా ఆలయములోని అన్నీ ఆర్జితసేవలు, పరోక్షసేవలు, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం టికెట్లు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి. అదే విధశీగానే సాక్షిగణపతి, హాటకేశ్వరంఫాలధార - పంచధార ,శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసివేయడం జరుగుతుంది. దేవస్థాన దత్తత దేవాలయాలలో కూడా యిదేవిధంగా ఆలయద్వారాలు మూసివేయబడుతాయి. 3వ తేదీ ఉదయం గం. 3.00లకు ఆలయద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత: కాలపూజలు, మహామంగళహారతులు జరిపించబడుతాయి. మహామంగళహారతులు సమయం నుంచే అనగా గం. 4. 30ల నుంచి గం. 5.30 గంటల వరకు మాత్రమే భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, అమ్మవారి దర్శనం కల్పించబడుతుంది. అనంతరం ఉదయం గం.6.00లకు శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయద్వారాలను మూసివేయ బడుతాయి. తిరిగి రాత్రి గం. 7.30లకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయశుద్ధి, మంగళ వాయిద్యాలు, సుసాంధ్యం, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి రాత్రి గం.9.00లకు శ్రీ స్వామిఅమ్మవార్ల మహామంగళ హారతులు జరిపించబడుతాయి. మహామంగళహారతుల సమయం నుంచే అనగా రాత్రి గం.9.00ల నుండి రాత్రి గం. 10.30ల వరకు భక్తులందరికీ శ్రీ స్వామివారి అలంకార దర్శనం, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించబడుతాయి. గ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన అన్నప్రసాదవితరణ కూడా నిలుపుదల చేయబడింది.

## మార్చి 2న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 2 నంది పత్రిక** మార్చి 2 సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ( పి జి ఆర్ ఎస్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను వీవవనిశీఖఎ.ఖజూ.ప్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానంలో శాస్త్రోక్తంగా కామదహనం





**శ్రీశైలం మార్చి 01(నంది పత్రిక)** ఫాల్గుణ శుద్ధ చతుర్దశిని పురస్కరించుకుని సాయంకాలం 6.30 గంటలకు ఆలయ ముందు భాగంలోని గంగాధరమండపం వద్ద కామదహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముందుగా ఆలయంలో శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను జరిపించబడ్డాయి. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో మనోహర గుండం ఎదురుగా వేంచేబు చేయించి విశేషపూజలను నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ నిర్వహించబడింది. ఈ పల్లకీసేవలోనే ఉత్సవమూర్తులు గంగాధర మండపం వరకు తోడ్కొని వచ్చి శాస్త్రోక్తంగా పూజదికాలు జరిపించిన తరువాత సాంప్రదాయాన్ని అనుసరించి మన్మథ రూపాన్ని దహనం చేయడం జరిగింది. కాగా మన్మథుడు శివతపోభంగం చేయగా, కోపించిన పరమేశ్వరుడు మన్మథుడిని ఫాల్గుణ శుద్ధ చతుర్దశి రోజే దహించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే కామదహనాన్ని నిర్వహించడం సాశీప్రదాయమైనది. కామదహన కార్యక్రమాన్ని వీక్షించడం వలన శివకటాక్షం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## ఈనెల 2వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి, 1: నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+=ూ) సేవలను సోమవారం 2.3.2026 వ తేదీన మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో మార్చి, 2 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతయాన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్: ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,

1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను జెండా ఊపి ప్రారంభించిన.... కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా .



**కర్నూలు నంది పత్రిక.....** గౌరవ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా పర్యవేక్షణలో , కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ల ఆదేశాల మేరకు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను ప్రారంభించామని కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా తెలిపారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మీడియా తో మాట్లాడుతూ....మార్చి 8 వ తేదిన జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా వారోత్సవాలను ప్రారంభించామన్నారు. ప్రభుత్వం , పోలీసు యంత్రాంగం మహిళలకు, విద్యార్ధులకు, చిన్నారులకు సాధికారత కల్పించే ఉద్దేశ్యంతో మహిళా పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఈ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఒక వారం రోజుల పాటు విద్యార్ధులు, మహిళలతో కలిసి మహిళా సాధికారత, మహిళల భద్రత అంశాల పై అవగాహన ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, పెయింటింగ్, డ్రాయింగ్, వక్తృత్వ, వ్యాస రచన పోటీలు, హెల్త్ క్యాంప్స్ , ఓపెన్ హౌస్ , సాంస్కృతి కార్యక్రమాలు, బ్యాండ్ షోలు నిర్వహిస్తామన్నారు. వ్యాస రచన, వక్తృత్వ విజేతలకు బహుమతులు పంపిణి చేస్తామన్నారు. మహిళలు, విద్యార్ధులు, చిన్నారులు బాగా చదువుకుని ఉన్నత స్ధానాలను చేరుకోవాలన్నారు. మహిళల పట్టుదల, ఆత్మవిశ్వాసం సమాజ ప్రగతికి బలమైన పునాది అన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112 , చైల్డ్ లైన్ 1098 , సైబర్ క్రైమ్ హైల్ప్ లైన్ 1930 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం ర్యాలీ కర్నూలు కొండారెడ్డి బురుజు నుండి ప్రారంభమై కోల్స్ కళాశాల మీదు గా పాత కంట్రోల్ రూం వరకు అక్కడి నుండి తిరిగి జిల్లా పోలీసు కార్యాలయం వరకు కొనసాగింది. ఆకతాయిల ఆట కట్టిస్తాం తిరుగుబోతుల తాట తీస్తాం,ఒంటిరిగా ప్రయాణిస్తున్నారా శక్తి యాప్ ఉపయోగించండి అనే స్లోగాన్స్ తో ఫ్లకార్డులు పట్టుకుని అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు మహిళా పియస్ సిఐలు రామయ్య నాయుడు, విజయలక్ష్మీ, కర్నూలు పట్టణ సిఐలు పార్ధసారథి, నాగరాజా రావు, మన్సురుద్దీన్, ఆర్ ఐలు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సైలు, శక్తి టీం మహిళా పోలీసులు, సచివాలయ పోలీసులు, శ్రీలక్ష్మీ, చైతన్య, కెవిఆర్ కళాశాల, సిరాక్ స్కూల్ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్సర్చ్ ఆపరేషన్ నిర్వహణ...

### సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిళ్ళు స్వాధీనం.... ఇన్స్పెక్టర్ అస్రార్ భాష



**నంద్యాల క్రైం, మార్చి01(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్పీ ఎం జావళి సూచనలతో నేటి తెల్లవారుజామున రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ అస్రార్ భాష స్థానిక పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వనగర్ మరియు ఫకీర్ పేట నందు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వనగర్ నందు నేర చరిత్ర గలవారు మరియు అనుమానితులు, రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్న జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

# 5వేల మినీ అంగన్వాడీ సెంటర్లను పూర్తి స్థాయి అంగన్వాడీ సెంటర్లుగా అప్గ్రేడ్ చేసిన కూటమి ప్రభుత్వం

## రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

**ఏలూరు/నూజివీడు చీఫ్ బ్యూరోమార్చి:01: నంది పత్రిక** మహిళా శిశు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో మహిళలు పిల్లలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందించడంతో పాటు వాటికి స్వంత భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్రాగునీరు, టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నమన్నారు. ప్రభుత్వం మహిళలు పిల్లలకు తీసుకుంటాం సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో మాతా, శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లు అత్యంత దయనీయ స్థితిలో ఉండేవని సకాలంలో టీచర్లకు జీతాలు చెల్లించే వారు కాదని టీచర్లు నానా ఇబ్బందులు పడేవారని అంగన్వాడీ సెంటర్లలో టెలివిజన్,ఆర్, ఓ, వాటర్, ఆటవస్తువులు, చార్టులు ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంటపాత్రలు, ఇలా పలు రకాల మౌలిక సదుపాయాలు నెలకొల్పిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చింది మా ప్రభుత్వం ఆన్నారు. అంగన్వాడీ టీచర్ల 9 డిమాండ్లలో చాలా వరకూ నెరవేర్చామన్నారు. క్రమంగా ప్రతీ నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లింపు. గత ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని దివాళా చేసిందని వారు చేసిన అప్పులకు మేము వడ్డీలు కడుతున్నామని తెలియజేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం రెండు సార్లు జీతాలు పెంచిందని అన్నారు. అంగన్వాడీ సెంటర్లలో త్రాగునీరు మరుగుదొడ్లకు రూ. 86.68.లక్షలు ఖర్చు చేశామని తెలిపారు. సుమారు. 75 కోట్లతో.5+, మొబైల్స్ కొనుగోలు చేసి 58,204 మంది టీచర్లుకు అందించామని తద్వారా సెంటర్లలో చిన్నారులకు, గర్భిణీలకు బాలింతలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందుతున్నాయన్నారు.



# ఈ నెల 2 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు**

**వై ఎస్ ఆర్ కడప చీఫ్ బ్యూరో,మార్చి 01: నంది పత్రిక** ఈ నెల 02 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. - అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజా.స్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. - ఈ నెల 02 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ( పి జి ఆర్ ఎస్)" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లు అప్రమత్తంగా ఉండండి





**అతివేగం ప్రాణానికే ప్రమాదం**

**మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు తప్పవు**

**ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలంతా చీకటి జీవితాలే**

**ఆర్టీసీ ప్రయాణం చేయండి...**

**సురక్షితంగా గమ్యస్థానం చేరండి.**

**నంద్యాల/ఆత్మకూరు, మార్చి01(నంది పత్రిక):-** ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజి నాయక్, అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి లు రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అప్రమత్తంగా ఉండే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని వాహన డ్రైవర్లకు ప్రజలకు రహదారి భద్రతపై ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్ అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి అవగాహన కల్పించారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ లో ఆర్టీసీ డ్రైవర్లకు వాహనాదారులకు అవగాహన కల్పించారు ముందుగా ఆర్టీసీ డిపో మేనేజర్ వినయ్ కుమార్ మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాలమేరకు రోడ్డు భద్రత పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా రహదారి ప్రమాదాల సంఖ్య ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని అన్నారు.చాలా ప్రమాదాలు అతివేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగం అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపరాదని,అది కేవలం డ్రైవర్‌కే కాకుండా రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తుందని హెచ్చరించారు.అతివేగం వల్ల వాహనాలపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు చోటుచేసుకుంటాయని,అందుకే వేగ నియంత్రణ పాటించడం అత్యంత అవసరమని తెలిపారు.రహదారి భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు రహదారి భద్రతపై అవగాహన పత్రాలను పంపిణీ చేశారు.ప్రజలు ఈ సూచనలను ఆచరణలో పెట్టి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి రోడ్లపై కనిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు తల్లిదండ్రులకు ముఖ్యమైన హెచ్చరిక పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయక తప్పదని ఘాటుగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పట్టణ ప్రజలు ఆర్టీసీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**మహానందిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు**

**నిర్వహించిన ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి**



**మహానంది,మార్చి 01 (నంది పత్రిక):-** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వాహనదారులను మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు.ఆదివారం రాత్రి మహానందిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి,సరైన ధృవపత్రాలు, హెల్మెట్ లేని పలువురి వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితమైన ప్రయాణాలు చేయాలన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేయడంతో పాటు, వాహనాలు సీజ్ చేస్తామని, యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహనంది పోలీస్ సిబ్బంది కిషోర్ కుమార్,రమణ,శేషన్న పాల్గొన్నారు.



# కొణిదెలలో వైభవంగా రథోత్సవము



**నంద్యాల/నందికొట్కూరు రూరల్, మార్చి01(నంది పత్రిక):-** నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామంలో మత్కోణిదేల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవమును ఆదివారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పాలపండ్ల ఎద్దుల బండ్ల పందెములను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సాయంత్రం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. కొణిదెల గ్రామ సర్పంచ్ నవీన్, వీరం ప్రసాద్ రెడ్డి, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భవన నిర్మాణరంగ కార్మికులు సంక్షేమ పథకాల లబ్ధికి వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

**ఉప కార్మిక కమీషనరు. పోలిశెట్టి శ్రీనివాస్**

**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 1 నంది పత్రిక** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో వివాహ కానుక పథకం, ప్రసూతి ప్రయోజన పథకం, సహజ మరణ ఉపశమన పథకం, అంత్యక్రియల వ్యయ సహాయ పథకాలు అమలు చేయనున్నట్లు ఏలూరు ఉప కార్మిక కమీషనరు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 01,2026 నుండి సంభవించే సంఘటనలు/ అర్హత గల ఘటనలపై క్లెయిమ్ దరఖాస్తులను సహాయ కార్మికాధికారులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు సంబంధిత సహాయ కార్మికాధికారిని సంప్రదించి దరఖాస్తులు సమర్పించవలసిందిగా ఆయన తెలియజేశారు. అదేవిధంగా 18 సంవత్సరముల వయస్సు నిండిన వారు భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నట్లైతే వెంటనే సహాయ కార్మికాధిరివారి కార్యాలయమునకు వెళ్లి నమోదు చేసుకోవలసిందిగా, గతంలో నమోదు చేసుకొని రెన్యువల్ చేసుకొని కార్మికులు ఉన్నట్లైతే వెంటనే రెన్యువల్ చేసుకోవలసిందిగా తెలియజేయడమైనది. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని సహాయ కార్మికాధికారుల కార్యాలయములనుకానీ, ఏలూరు ఉప కార్మిక కమీషనర్ కార్యాలయమునుగాని సంప్రదించాలని తెలిపారు.

# అంగన్వాడీలకు 2సార్లు వేతనాలు పెంచింది... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**మీ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది.**



**జూపాడుబంగ్లా: మార్చి: 1:(నంది పత్రిక )** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు ఆదివారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీలకు గతంలో ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా రెండు సార్లు వేతనాలు పెంచింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అన్ని సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారన్నారు. ఈ క్రమంలో అంగన్వాడీలకు గతంలో ఇచ్చిన హామీల గురించి కూడా ప్రభుత్వం పరిశీలన చేస్తోందన్నారు. అయితే ఈ 20 నెలల కాలంతో పాటు గతంలో అంగన్వాడీలకు ఏం చేశామన్నది ఒక్కసారి గమనించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిందన్నారు. 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5+ స్మార్ట్‌ఫోన్లు అందించిందన్నారు. అంగన్వాడి కేంద్రాల హాజరు 70 శాతం నుంచి96 శాతానికి పెరగడం కూటమి పాలనకు ఇచ్చిన ప్రత్యక్ష ఫలితం అన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిన విషయాన్ని ఎవరూమర్చిపోవదన్నారు. గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, కట్ట పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 1 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 2వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.

# కొప్పుల ప్రసాద్ కు "కళా తరంగ విశిష్ట పురస్కారం"..

**కర్నూలు ప్రతినిధి. మార్చి 01 . (నంది పత్రిక ):**శ్రీ రంగ మాధురి కళాలయం వ్యవస్థాపకులు, ప్రముఖ హార్మోనిస్ట్ మరియు కందుకూరి విశిష్ట సేవా పురస్కార గ్రహీత స్వర్గీయ దాసరి రంగముని సంస్మరణ సభ ఆదివారం నాడు సి క్యాంప్‌లోని టి.జి.వి. కళాక్షేత్రంలో ఘనంగా జరిగింది.కార్యక్రమానికి కళారత్న పత్తి ఓబులయ్య (అధ్యక్షులు, టి.జి.వి. కళాక్షేత్రం) అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మిడుతూరు పి. దశరథ రామయ్య, డా!! హరికిషన్ పాల్గొని, రంగముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రంగముని గారు కళా రంగానికి అందించిన సేవలను, వారి వ్యక్తిత్వాన్ని కొనియాడారు. అనంతరం వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి "కళా తరంగ విశిష్ట పురస్కారాలు" అందజేశారు. సాహిత్య రంగానికి కాను నంద్యాలకు చెందిన రచయిత కొప్పుల ప్రసాదు ఎంపిక చేసి ఘనంగా సత్కరించడం జరిగింది సాంస్కృతిక ప్రదర్శనలు,కార్యక్రమంలో భాగంగా యుగంధర్ బాబా యాదవ్ బృందం నిర్వహించిన ఆధ్యాత్మిక భజన కీర్తనలు అలరించాయి. అలాగే, చిన్నారులచే ప్రదర్శించబడిన సంగీత, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, సాహితీవేత్తలు, పాల్గొన్నారు.కార్యక్రమ నిర్వహణను దాసరి వెంకట రమణ పర్యవేక్షించారు.కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు,శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర నీలం వేంకటేశ్వర్లు రఫీ తదితర సాహితీవేత్తలు, పండితులు అభినందించారు.



# ఆర్థిక రంగాన్ని భ్రష్టు పట్టించిన గత ప్రభుత్వం

### అంగన్ వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
### క్లిష్ట పరిస్థితుల్లోనూ ఉద్యోగులకు బాసటగా కూటమి ప్రభుత్వం
### వేతనాల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి
### రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి, మార్చి01. నంది పత్రిక:**రాష్ట్ర ఆర్థిక రంగాన్ని గత ప్రభుత్వం పూర్తిగా దివాలా తీయించి, భ్రష్టు పట్టించిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల గత ప్రభుత్వ హయాంలో వారు చేసిన అప్పులకు, ప్రస్తుతం వస్తున్న రాష్ట్ర ఆదాయంతో పాటు అదనంగా అప్పులు తెచ్చి వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని ఉన్నదని ఆదివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటన లో మంత్రి ఫరూక్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అంగన్ వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్ వాడీల వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్ వాడీ కేంద్రాల మౌళిక సదుపాయాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.లి

**ఆలస్యంగా జీతాల చెల్లింపుకు శాశ్వత చెక్** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి ఫరూక్ అన్నారు. క్షేత్ర స్థాయిలో సులభతరంగా, సాంకేతికతను అందిపుచ్చుకొని సేవలందించేందుకు వీలుగా 58,204 మంది అంగన్ వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం పంపిణీ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందించడానికి 5జి సేవలతో సిబ్బంది విస్తృత సేవలు అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అంగన్ వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు చేస్తున్న కృషికి నిదర్శనంగా పేర్కొనవచ్చని అన్నారు.గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 బడ్జెట్ లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్ వాడీలకు అండగా నిలిచిన ఘనత సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అంగన్ వాడీలలో సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా అన్ని చర్యలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,000 మినీ అంగన్ వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్ వాడీ కేంద్రాలుగా ఉన్నతీకరించిందని అన్నారు. దీంతో మినీ అంగన్ వాడీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాల చెల్లింపులతోపాటు, కొత్తగా 5,000 మంది అంగన్ వాడీ సహాయకులను ప్రభుత్వం నియమించనున్నదని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.అంగన్ వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు.వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వెల్లడించారు.

**ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం** లిగత ప్రభుత్వ విధ్వంసపాలన కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం, తద్వారా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గా ప్రజలందరి మన్ననలు పొందుతున్నదని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్లిందన్నారు. చేసిన తప్పులను, పాపాలను కప్పిపుచ్చుకునేందుకు గత ప్రభుత్వ పాలకులందరూ కూటమి ప్రభుత్వాన్ని, కూటమి నాయకులను టార్గెట్ చేసుకొని విమర్శలు గుప్పిస్తుండడం చూసి రాష్ట్ర ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు



## ఒత్తిడిని జయించి పరీక్షలకు సిద్ధం కావాలి

### అవుకు ఎస్ఐ అశోక్



**అవుకు మార్చి01(నంది పత్రిక):-** మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థినిలు ఒత్తిడిని జయించి పరీక్షలకు సిద్ధం కావాలి అని అవుకు ఎస్సై జి అశోక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరీక్షల సమయం సమీపిస్తుండడంతో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండి పరీక్షలను బాగా రాయాలి అని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు బహుమతులను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ & రోడ్ రూల్స్ ను పాటించాలి.

### నిభందనలు తెలుపుతున్న సిఐ వెంకటేశ్వర రావు.



**బేతంచెర్ల మార్చి 1 ( నంది పత్రిక ).** ఆదివారం బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ట్రాక్టర్ డ్రైవర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిభందనలు పాటించాలని, తమ కుటుంబాలను మదిలో పెట్టుకొని వాహనాలను నడుపాలని అన్నారు. ట్రాక్టర్లకు అధిక లోడు వేయరాదన్నారు. అతి స్పీడుతో వాహనాలను నడుప రాదన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, సమావేశనికి హాజరైన ట్రాక్టర్ డ్రైవర్లకు సిఐ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కుప్పం డిగ్రీ కళాశాలలో 16వ వార్షికోత్సవం



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) మార్చి 1 :** కుప్పం డీగ్రీ కళాశాలలో ఘనంగా 16వ వార్షికోత్సవాన్ని బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో కుప్పం డిగ్రీ కళాశాల నుండి విద్యార్థులు మెరిటోరియన్ అవార్డుకు ఎంపికయ్యారని తెలిపారు. తమ విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించడం అభినందనీయమన్నారు. కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ... 16 సంవత్సర కాలంగా ఉన్నత విద్య ప్రమాణాలతో కుప్పం డీగ్రీ కళాశాల విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితురాలైన ప్రముఖ సింగర్, యూట్యూబర్ సమీరా భరద్వాజ్ తన ఆటపాటతో అందరినీ అలరింపజేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజ్, కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్ దాడిలో గాయపడ్డ యువకుడు దిలీప్ మృతి గంగన్నపల్లె హరిజవాడలో విషాదం



**కాశినాయన మార్చి 01 (నంది పత్రిక ):**కాశినాయన మండలం గంగన్నపల్లె హరిజవాడకు చెందిన కందుల దిలీప్ (24) అనే యువకుడిపై గత ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన దిలీప్‌ను మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి దిలీప్ తుది శ్వాస విడిచాడు. చిన్న వయసులోనే దిలీప్ మృతి చెందడంతో అతని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు పాల్పడిన నేరస్తులు ఎవరు అన్నది ఇంకా తెలియరాలేదు. దిలీప్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి ఒకటి నంది పత్రిక:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ వాస్తవ్యులు ఏఎన్ఆర్ హుస్సేన్ భాష ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఆళ్లగడ్డ పట్టణంలోని కొత్త మజీద్ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి హాజరై ముస్లిం మత పెద్దలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి , గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## తాళం వేసిన ఇంట్లో చోరీ..!

:తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకీ పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అజిలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంతిరెడ్డిపల్లి గ్రామంలో గోరటి అలివేలు ఫిబ్రవరి 27న తన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ లోని తన కుమారుని నివాసానికి చేరుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం మార్చి 01న ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి బడటం గమనించి ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి అర్ధతులం బంగారం, రెండు వెండి మొలతాడులను రూ.10 వేల రూపాయలు దొంగిలించ బడి, బీరువా లోని బట్టలు కాల్చి వేశారని వాపోయారు. వాటి మొత్తం విలువ 1 లక్ష 50 వేల రూపాయల విలువగల వస్తువులను దొంగిలిచారని వెల్దండ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు . బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

## రెండేళ్లలో ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదు

### కూటమి ప్రభుత్వంపై పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శ



**పోరుమామిళ్ల, మార్చి 01(నంది పత్రిక ):**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో మంజూరైన పెన్షన్లను రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 లక్షలకుపైగా తొలగించారని ఆయన ఆరోపించారు. అప్పట్లో ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా వాలంటీర్లు ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడమే కాకుండా అధికార పార్టీ నాయకులను రంగంలోకి దించి, మీడియా కవరేజ్ కోసం వారి చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతోందని విమర్శించారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28వ తేదీనే ఒకరోజు ముందుగా పెన్షన్లు ఇచ్చి, దానిని పెద్ద ఘనకార్యంలా ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించారని, అది బోగస్ హామీగానే మిగిలిపోయిందని అన్నారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా 60 సంవత్సరాలు దాటిన అర్హులైన వారు లక్షల సంఖ్యలో దరఖాస్తులు చేసినా ఇప్పటివరకు ఒక్కరికీ కూడా కొత్తగా పెన్షన్ మంజూరు చేయలేదని తెలిపారు. 4000 రూపాయలు ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటూ, ఉన్న పెన్షన్లను తొలగించడం, కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి...

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి....

**నంద్యాల క్రైం, మార్చి01(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు.

**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 01( నంది పత్రిక )** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేదవారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని పేదవాడి కలను సకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామంలో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, 16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులుకొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.

కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతాన్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఏటూరు నాగారం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సైన్స్ డే సందర్భంగా పాఠశాలల్లో ఇన్నోవేషన్ అవగాహన కార్యక్రమం





నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . (నంది పత్రిక ):జాతీయ సైన్స్ డే సందర్భంగా శాంతిరం ఇంజినీరింగ్ కళాశాల ఈ-సెల్ విద్యార్థులు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్నోవేషన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం భవిష్యత్తు భారత నిర్మాణానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. "ఇన్నోవేషన్ అనేది పెద్ద నగరాల్లో లేదా ల్యాబ్‌లలో మాత్రమే పుట్టేది కాదు, గ్రామ పాఠశాలల్లో కూడా గొప్ప ఆలోచనలు పుడతాయి" అని ఆయన అన్నారు.విద్యార్థులు సమస్యలను గమనించి, వాటికి సరళమైన పరిష్కారాలను ఆలోచించే అలవాటు పెంచుకోవాలని సూచించారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగాధిపతి డా. ఎన్. రమాదేవి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలోనూ ఒక ఇన్నోవేటర్ దాగి ఉన్నాడని తెలిపారు. పరిశీలన, సృజనాత్మకత, ధైర్యం ఉంటే చిన్న ఆలోచన కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలపై ఆసక్తి పెంపొందించడం లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాణ్యం మోడల్ స్కూల్, బండి ఆత్మకూరు మోడల్ స్కూల్, కొత్తపల్లి స్కూల్, తిమ్మాపురం మోడల్ స్కూల్, నెరవాడ గర్ల్స్ స్కూల్, నంద్యాల గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, గోస్పాడు మోడల్ స్కూల్, సిర్వెల్ల మోడల్ స్కూల్ పాఠశాలల్లో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు "ఆవిష్కరణ అంటే సమస్యను గమనించడం, భిన్నంగా ఆలోచించడం, సరళమైన పరిష్కారం సృష్టించడం" అని వివరించారు. పెద్ద డబ్బు లేదా పెద్ద యంత్రాలు అవసరం లేదని, స్మార్ట్ థింకింగ్ ఉంటే చాలు అని తెలియజేశారు. వాటర్ ఫిల్టర్ బాటిల్, రేన్ కవర్ ఉన్న స్కూల్ బ్యాగ్, ఆటో వాటర్ ట్యాప్, పశువుల సేఫ్టీ రిఫ్లెక్టర్, బోర్వెల్ వాటర్ లెవల్ ఇండికేటర్ వంటి దైనందిన జీవిత ఉదాహరణలతో విద్యార్థులను ఆలోచింపజేశారు.మీ ఇంటి సమస్యలు, మీ గ్రామ సమస్యలు ఏమిటి?" అనే ప్రశ్నలతో వాటర్ వేజ్‌టేజ్, గార్బేజ్ ఓవర్‌ఫ్లో, విద్యుత్ సమస్యలు, భద్రత అంశాలపై చర్చించారు. "తరగతి గదుల్లోనే ఆవిష్కరణలు ప్రారంభమవుతాయి" అనే సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు.





# విలేకరి వృత్తిలో 27 వసంతాలు...

**ల్యాండ్ పోన్ నుండి ఆండ్రాయిడ్ ఫోన్ల వరకు..**
**కవర్లో న్యూస్ పెట్టీ ఎర్ర బస్సు ద్వారా ఎడిసన్ కు పంపే రోజుల నుండి.**
**వాట్సాప్ టెలిగ్రాం మెయిల్ వరకు**
**హైదారాబాద్ ప్రింటింగ్ ప్రెస్ నుండి కర్నూలు ప్రింటింగ్ ప్రెస్ వరకు.**
**గన్ను కన్నా పెన్ను పవర్ గా ఉన్న సమయం నుండి .. లేటెస్ట్ టెక్నాలజీ మీడియా వరకు. విలేకరి వృత్తిలో 27 వసంతాలు.**




శిరివెళ్ల :-(నంది పత్రిక) సమాజానికే కాదు పత్రికలు, టీవీ ఛానల్లకు సైతం విలేకరులు మూల స్థంభం లాంటి వారు.

**జీత భత్యాలు,**ఉద్యోగ భద్రత లేని రాత్రి, పగలు అని తేడా లేని 24 గంటలు వార్త సేకరణలో నిమగ్నమై ఉండే వృత్తి ఏదైనా వుంది అంటే అది ఒక విలేకరి వృత్తి. విలేకరి వృత్తిలో కొందరి నుంచి ప్రమాదాలు ఉన్నా భయపడకుండా వృత్తి ధర్మాన్ని పాటిస్తారు. తోపులాటలు, అల్లర్లు లాఠీ ఛార్జీలు, ఫైరింగ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్ట్ కు ఎలాంటి రక్షణ ఉండదు. విధి నిర్వహణలో ప్రాణాపాయం ఏర్పడితే బాధిత జర్నలిస్ట్ కుటుంబ సభ్యుల పరిస్థితి ఏంటో అర్థం కాదు.

**జర్నలిస్ట్ ను ఆదుకునే నాధుడు ఉండడు.** సమావేశాలు, సభలకు వెళ్లినప్పుడు అనేఖ సార్లు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. యాడ్ సేకరణ మరియు యాడ్ బకాయిల వసూళ్లలో కొందరు మొండికేసి విలేకరులకు నష్టాలకు సైతం గురి చేస్తూ వుంటారు. మరి కొందరు హెడ్ ఆఫీసులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తుంటారు.

**ఇలా చెప్పుకుంటూ పోతే నేడు విలేకరీ వృత్తిలోఎన్నో సమస్యలు** సంఘంలో గౌరవ మర్యాదలు ఉన్నాయి అంటే అది ఒక మంచి వార్తలు రాసినప్పుడు వృత్తిలో లభించే ఆత్మసంతృప్తి మాత్రమే..

చింతల ఓబులేసు సీనియర్ జర్నలిస్ట్..

# చాగలమర్రి లోని పలు కాలనీలో సీసీ రోడ్లు ప్రారంభించిన: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





## రోడ్లు డ్రైనేజీల కొరత లేకుండా చూస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## - వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారు జీతం మాత్రం కావాలి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ (చాగలమర్రి) ప్రతినిధి మార్చి 1నంది పత్రిక చాగలమర్రి మండలంలో ఎక్కడ కూడా రోడ్లు డ్రైనేజీల కొరత ఉండకుండా ఉండాలని ఉద్దేశంతోనే పనులని త్వరగా పూర్తి చేస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే చాగలమరి పట్టణంలో సుడిగాలి పర్యటన చేసి పలు కాలనీలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాగలమర్రి మండలం లో ఎన్ ఆర్ ఈజీఎస్ మొదటి విడత కింద వేసిన నాలుగు రోడ్లను ప్రారంభించడం జరిగిందని,మొదటి విడత రెండు కోట్ల 50 లక్షలు ,రెండో విడత లో రెండు కోట్ల రెండు లక్షల రూపాయలు మంజూరు అయిందన్నారు. గత ప్రభుత్వంలో చాగలమర్రి మండలానికి సంబంధించిన టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని, వైసీపీ నాయకులు మాకు లోపల పనులు జరుగుతున్నాయిలే ఏమీ కాదులే అంటూ అనుకుంటున్నారేమో ఆరు నెలలు ఆగండి సిసి రోడ్లు ప్రజలకు చేసే అభివృద్ధి అంతా అయిపోయిన తర్వాత రాజకీయం కూడా మొదలు పెడతామన్నారు. ఎన్నికలకు ముందు వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వం ముగ్గురు కలిసి పోటీ చేస్తుంటే మేము సింహం సింగిల్ గా పోటీ చేస్తాం అంటూ మాట్లాడారని ఇప్పుడు ఆ సింహాలు ఎక్కడ ఉన్నాయో మరి జ్యూలో ఉన్నాయో అడవిలో ఉన్నాయో అసెంబ్లీకి మాత్రం రావడం లేదన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తానని, ఆళ్లగడ్డ నుంచి అమరావతి వరకు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు.గతంలో వైసీపీ కీ 11 సీట్లకే పరిమితం చేశారని రాబోయే రోజుల్లో అవి కూడా లేకుండా ప్రజలే మిమ్మల్నితరిమికొడతారన్నారు.

**ఎమ్మెల్యేలకు గజమాలతో ఘన స్వాగతం** ఆదివారం చాగలమరి పట్టణంలో పలు కాలనీలలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవమునకు విచ్చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు చాగలమర్రి టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమి మాబు షరీఫ్, నాగూర్,ఇంతియాజ్, గాంధీ నాయి బ్రాహ్మణ నాయకులు గజమాలలతో పూలవర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు.

**కులురు రస్తా వద్ద ఫ్లైఓవర్ నిర్మించండి -- కాలనీవాసులు** పట్టణంలోని కూలూరు వస్తా వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించి ప్రమాదాలను అరికట్టే కాపాడవలసిందిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను కాలనీవాసులు వినతులను సమర్పించుకున్నారు. నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలలో తాగునీరు విద్యుత్ రహదారులు మౌలిక సదుపాయాలు కల్పించే తమను ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అక్కడే ఉన్న పిఆర్ఏఈ, తహసిల్దారును కాలనీలో పర్యటించే వాళ్లకు కావాల్సిన మౌలిక సదుపాయాల ను నివేదికను తయారుచేసి తనకు ఇవ్వాలని నివేదికలు అందిన వెంటనే కాలనీలలో అభివృద్ధి పనులు చేపడతామని కాలనీవాసులకు ఎమ్మెల్యే హామీని ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష,టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, మీ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముల్లా అజిముద్దీన్, టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి కొలిమి మాబు షరీఫ్ ఆలంశ గారి మౌలాలి హనీఫ్ జట్టి నాగరాజు దాదా బీడి భాష నూర్ భాషా అబ్దుల్లా బారిక్షమల్ హుస్సేన్నా, వివిధ గ్రామాల టిడిపి నాయకులు భూమా అభిమానులు పాల్గొన్నారు.








# కల్వాల మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక.







కేసముద్రం, మార్చి 01(నంది పత్రిక):కేసముద్రం మండలం లోని కల్వాల గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా కూన మల్లేశం ఎన్నికయ్యారు. ఆదివారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని ఎంకే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన మున్నూరుకాపు సంఘం 35వ వార్షిక సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కూన శ్రీను, కోశాధికారిగా గనె యాదగిరి, ఉపాధ్యక్షులుగా గొట్టం యాకాంతం, సహాయ కార్యదర్శిగా పిన్ని రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు కొంతం శ్రీనివాస్, సింగంశెట్టి ఏకాంతం, పూజరి సూరయ్య, ఆకుల సుధాకర్, సుంకరి వెంకన్న, పాల శ్రీనివాస్, కూన భద్రాద్రి తదితరులు పాల్గొన్నారు.

# బిచ్యానాయక్ తండ బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక.





కేసముద్రం, మార్చి 01(నంది పత్రిక):మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ఆదేశానుసారం కేసముద్రం మండలం బిచ్యానాయక్ తండాలో ఆదివారం గ్రామ సర్పంచ్ రవి నాయక్ వాంకుడోత్ ఆధ్వర్యంలో బిచ్యనాయక్ తండ బిఆర్ఎస్ గ్రామ పంచాయితీ గ్రామ కమిటీని బిచ్చనాయక్ తండా బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. బిఆర్ఎస్ గ్రామాధ్యక్షుడిగా ధరావత్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అంగోతు సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# శ్రీశైలం దేవస్థానంలోనందీశ్వరస్వామివారికి విశేషపూజలు





**శ్రీశైలం మార్చి 01 (నంది పత్రిక)** త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.

వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ. 1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును లేదా ద్వారా చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదే విధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్దంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.





# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలకు పొంగులేటి హామీ

**ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగాఉంటుంది.**

**పేదల నుంచి డబ్బు వసూళ్లు చేసిన దళారుల నుంచి ఆయా మొత్తాలను రికవరీ చేసి బాధితులకే ఇప్పిస్తాశీ..**

**ఈనెల 15వ తేదీలోగా నివాస స్థలాల పట్టాతోపాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం..**

**వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం**





**ఖమ్మం జిల్లా/ మార్చి 01/ నంది పత్రిక** : నగర శివార్లలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కూల్చివేతల కారణంగా ఇళ్లు కోల్పోయిన పేదలకు తెలంగాణా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక హామీ ఇచ్చారు. ఇక్కడ భూ ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అర్హులైన పేదలకు ఈనెల 15వ తేదీలోగా నివాస స్థలాల పట్టాతోపాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కింద రూ. 5.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేస్తామని ప్రకటించారు. అంతేగాక పేదల నుంచి డబ్బు వసూళ్లు చేసిన దళారుల నుంచి ఆయా మొత్తాలను రికవరీ చేసి బాధితులకే ఇప్పిస్తామని భరోసా కల్పించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి మంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారంఅందించాలన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని, తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు. వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే, శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు.వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారో, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌళిక వసతులు కల్పిస్తామని మంత్రి చెప్పారు.పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, వెలుగుమట్ల బాధితులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దిగువలో అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణోత్సవం





**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 1 నంది పత్రిక** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలశీలో అహోబిల మఠం 46వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ సమక్షంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం దిగువ అహోబిలంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామానుజన్ ఆధ్వర్యంలో ప్రహ్లాద వరదస్వామి, అమృతవల్లి అమ్మవార్ల కళ్యాణోత్సవం చూడ ముచ్చటగా నిర్వహించారు. ఉదయాన్నే ఉత్సవ మూర్తులైన ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్ల తో పాటు అమృతవల్లి అమ్మవారికి కూడా కళ్యాణ స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ అభిషేకం కార్యక్రమానికి పద్మశాలి సంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. సాయంత్రం ఉత్సవమూర్తులైన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయం నుండి ఊరేగింపుగా కళ్యాణ మండపం వరకు ఊరేగించారు. అక్కడ అర్చకులు నిర్వహించిన ఎదుర్కోల కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. మండపం వద్దకు చేరుకున్న స్వామి అమ్మవార్లను కళ్యాణ మండపంలో ఆసీనులను చేసి అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామి సమక్షంలో కళ్యాణం తంతు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో స్వామివారి తరపున అధికారులు అర్చకులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేలాదిమంది భక్తులు తిలకిస్తుండగా పీఠాధిపతి సమక్షంలో మాంగల్య ధారణ తంతు జరిగింది. చివరగా స్వామి అమ్మవార్ల పేరిట అర్చకులు ముత్యాల తలంబ్రాలు స్వామి అమ్మ వారి చెంతన పోశారు. కళ్యాణ తంతు తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ, నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి, యువ నాయకులు గంగుల ఫణి కృష్ణారెడ్డి, గంగుల భరత్ రెడ్డి లు పాల్గొన్నారు. కాలింగ నర్తన అలంకారంలో జ్వాలా నరసింహస్వామి: ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా జ్వాలా నరసింహస్వామి కళింగ నర్తన అలంకారంలో దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామి వారు పల్లకిపై కొలువు తిరిగి ఆలయ తిరువీధుల్లో ఊరేగారు. రాత్రి జ్వాలా నరసింహస్వామి భక్తులకు అశ్వ వాహనంపై దర్శనమిచ్చారు.



# మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం.

**టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**



**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 01( నంది పత్రిక )** మల్లూరు దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గార్లకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, డోలు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి శ్రీనివాస రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్, పినపాక, భద్రాచలం, శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు లతో కలిసి దర్శించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రులకు, శాసన సభ సభ్యులకు ఆలయ విశిష్టతను కులకషంగా వివరించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియా తో మాట్లాడుతూ మల్లూరు గుట్టలో స్వయంభుగా వెలసిన హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి విశిష్ట ప్రాముఖ్యత కలిగి ఉందని దశాబ్దాల కాలం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి వారి దర్శనం కోసం రావటం జరుగుతుందని భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారనే పూర్తి విశ్వాసం తో భక్తులు వస్తుంటారని అన్నారు. ములుగు ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రాలు నెలవై ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి , ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా మేడారం జాతరను అద్భుతంగా 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా అభివృద్ధి చేసుకొని, మహా జాతరను గత నెల చివరిలో విజయవంతం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లోని దేవాలయాలను బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటికి సంబంధించిన పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు.స్థానిక మంత్రి సీతక్క కోరిక మేరకు దేవాలయాన్ని అద్భుతంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని, అన్ని మతాల భక్తుల మనోభావాలను, అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఓ మహేష్, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ సురేశ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com